ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 03 సంచిక -75 పేజీలు - 8 వెల - 03/- శనివారం 4 జులై 2026






# రాయలసీమకు తిరుగులేదు

**రాయలసీమ ప్రాంతాన్ని 'ఉక్కుసీమ'గా మారుస్తా**



## జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులకు శ్రీకారం

- సున్నపురళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మాణం
- సీమలో పారాల్సింది రక్తం కాదు..నీళ్లు
- మావిగన్, విజయవాడ..రేపు మరేంటో
- జగన్ తీరుపై పరోక్షంగా విమర్శలు
- సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

**అమరావతి,జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌ను సరికొత్త పారిశ్రామిక హబ్‌గా, ముఖ్యంగా 'స్టీల్ స్టేట్'గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.
కడప జిల్లాలోని జమ్మలమడుగు మండలం సున్నపురళ్లపల్లెలో రూ.16,350 కోట్లతో నిర్మించనున్న ప్రతిష్టాత్మక జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఆ తర్వాత విజయనగరం జిల్లాలోని జిందాల్ పారిశ్రామిక పార్కును వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన**మిగతా 2లో...**



# గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పవన్ కల్యాణ్ భేటీ

- వివిధ అంశాలపై గవర్నర్ తో ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడించిన పవన్
- అంతకుముందు సైబర్ క్రైమ్ ఐజీ ఆకే రవికృష్ణతో సమావేశం
- గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై 'ఈగల్' విభాగం నివేదిక సమర్పణ
- సోషల్ మీడియా వేధింపులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఐజీ వెల్లడి

**అమరావతిజులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుక్రవారం నాడు రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సాయంత్రం పవన్ విజయవాడలోని లోక్ భవన్ కు వెళ్లారు. ఈ భేటీ చాలా ఆత్మీయంగా, ఫలప్రదంగా జరిగిందని పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా తెలిపారు. పలు అంశాలపై ఇరువురూ చర్చించుకున్నారని, గవర్నర్ మార్గదర్శకత్వం, ఆతిథ్యం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. **2లో...**




# ఎస్ఐఆర్ నిలిపేయండి..

- సుప్రీంకోర్టుకు 23 మంది విపక్ష నేతల లేఖ
- ఓటర్ల తొలగింపుపై తీవ్ర అభ్యంతరం
- ఈవీఎంలపై ప్రజా చర్చ కోరిన విపక్షాలు
- కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణ
- ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని వ్యాఖ్య



**న్యూఢిల్లీ,జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
దేశ ఎన్నికల ప్రక్రియపై తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తూ విపక్షాలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశాయి. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు ఏర్పడిందని ఆరోపించాయి.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు 23 మంది విపక్ష నేతలు ఈ లేఖపై సంతకం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజల అసలు తీర్పు ప్రతిబింబించడం లేదని ఆరోపించారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల**మిగతా 2లో...**

# ఏపీ హైకోర్టుకు ముగ్గురు అదనపు న్యాయమూర్తులు..

- కేంద్రం ఉత్తర్వులు
- నియామకాలకు రాష్ట్రపతి ఆమోదం
- మే 4న పేర్లు ఖరారు చేసిన కొలీజియం
- కేంద్రం పరిశీలన తర్వాత ఉత్తర్వులు



**న్యూఢిల్లీ,జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు అదనపు న్యాయమూర్తుల నియామకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్రపతి ఆమోదంతో నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ వెల్లడించారు.
అదనపు న్యాయమూర్తులుగా సునీత గంధం, ఆలపాటి గిరిధర్, పురుషోత్తం కుమార్ చింతలపూడి నియమితులయ్యారు. **మిగతా 2లో...**

# అమరావతి అప్పుల భారం ప్రజలపైనే పడుతుంది: సజ్జల

- ఏపీ ఇప్పటికే లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయిందన్న సజ్జల
- అమరావతి కోసం మరో రూ. 2 లక్షల కోట్ల భారం మోపితే ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్న
- ప్రభుత్వాన్ని వైసీపీ ప్రశ్నిస్తూనే ఉంటుందన్న సజ్జల

**అమరావతిజులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
రాజధాని అమరావతి అభివృద్ధి పేరుతో కూటమి ప్రభుత్వం భారీ అప్పులు చేస్తోందని... ఈ భారం చివరికి రాష్ట్ర ప్రజల నెత్తినే పడబోతోందని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా ధనంతో చేపట్టే ప్రతి ప్రాజెక్టుపై పారదర్శకత ఉండాలని అన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రజల తరఫున ప్రశ్నించే హక్కు ప్రధాన ప్రతిపక్షంగా తమకు ఉందని ఆయన స్పష్టం చేశారు. **2లో...**



# లిఫ్ట్ ఇరిగేషన్‌కు పూర్వ వైభవం

-పదేళ్ల నిర్వహణకు 4,500 కోట్లతో టెండర్లు.
-శాశ్వత సాగునీటి భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం.
జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.

**జగ్గయ్యపేట, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకువచ్చి 8.2 లక్షల ఎకరాలకు శాశ్వత సాగునీటి భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్య పేట నియోజకవర్గంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం పర్యటించారు. 15 కోట్లతో అక్కడి వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులను ఆయన ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల రిపేర్లు,**మిగతా 2లో...**



# అప్పులపై అబద్దాలు

**పూటకో మాట.. రోజుకో అడ్రస్‌లా జూపల్లి తీరు**
**విమర్శలు గుప్పించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**

**సంగారెడ్డి,జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన అప్పుల విషయంలో అబద్దాలు చెప్తున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన ఎస్ఐఆర్ పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో చేసిన అప్పు రూ. 1,77,058 కోట్లు అని మంత్రి జూపల్లి కృష్ణారావు నాకు లేఖ రాశాడు. కానీ రేవంత్ రెడ్డి నాలుగు నెలల క్రితం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.3,45,294 కోట్లు అని చెప్పాడు. నాలుగు నెల కిందనే నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి అంత చెప్పాడు అంటే ఈ నాలుగు నెలలది కూడా కలిపితే రూ. 4 లక్షల**మిగతా 2లో...**



# రుషికొండ ప్రాజెక్టును అభివృద్ధికి చర్యలు

**ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ తరహాలో అప్పగింత**
**ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి అవకాశం**



**అమరావతిజులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
రుషికొండ భవనాల విషయంలో ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏపీటీడీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. హిల్‌టాప్‌లోని భవనాల నిర్వహణ, ఆపరేషన్, మార్కెటింగ్ కోసం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటెస్ట్ ను ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేసింది.**మిగతా2లో...**

# అమర్‌నాథ్ యాత్రికులకు మోడీ శుభాకాంక్షలు

**యాత్రలో పాల్గొనడం గొప్ప అనుభూతిగా వెల్లడి**
**యాత్రలో జాగ్రత్తలు పాటించాలంటూ ఎక్స్ వేదికగా పిలుపు**

**న్యూఢిల్లీ,జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
అమర్‌నాథ్ యాత్రను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర యాత్రను ఒక 'గొప్ప భాగ్యం'గా అభివర్ణించిన ప్రధాని, భక్తి శ్రద్ధలతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన జాతీయ భావనతో భక్తులు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. శివభక్తులను ఉద్దేశించి రాసిన లేఖను ఎక్స్ వేదికగా పంచుకుంటూ మోదీ పలు కీలక విషయాలను ప్రస్తావించారు.'పవిత్రమైన అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనడం ఒక గొప్ప భాగ్యం. ప్రతి సంవత్సరం మంచు లింగంని నేరుగా దర్శించుకునే ఈ అవకాశం లక్షలాది మంది శివభక్తులకు అత్యంత పవిత్రమైన, మరపురాని**మిగతా 2లో...**



# రాయలసీమకు తిరుగులేదు

మొదటిపేజీ తరువాయి

సభలో సీఎం మాట్లాడారు.రాయలసీమకు స్వర్ణయుగం ప్రారంభమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలోనే మొదటిసారిగా గ్రీన్ స్టీల్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. కేవలం విశాఖపట్నం మాత్రమే కాకుండా, రాయలసీమ ప్రాంతాన్ని కూడా 'ఉక్కుసీమ'గా మారుస్తామని హామీ ఇచ్చారు. గతంలో స్టీల్ ప్లాంట్ పేరుతో కొందరు ఐరన్ ఓర్‌ను దోచుకుంటూ స్మగ్లింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రాంతానికి రూ.4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకువచ్చామని అన్నారు. అంతేకాదు స్థానికంగా పరిశ్రమలు స్థాపించి ఇక్కడి యువతకే ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. గతంలో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తీసుకురావడం వల్ల ఆ ప్రాంత రూపురేఖలు మారాయన్నారు. ఇప్పటివరకూ అక్కడ 19 లక్షల కార్లు తయారయ్యాయని గుర్తుచేశారు. రాయలసీమకు ఎవరి వల్ల నష్టం జరిగింది, ఎవరి హయాంలో మంచి జరిగిందో ప్రజలు చరిత్రను ఒకసారి గుర్తుచేసుకోవాలని కోరారు. స్టీల్ ఎ÷-లాంట్ ఏర్పాటుతో రాయలసీమ చరిత్రలో నవశకం మొదలైంది. రాయలసీమ బిడ్డగా అభివృద్ధి చేసి చూపెడతా. రాయలసీమ అంటే కరవు నేల కాదు జలకళ కాబోతోందన్నారు. ఈ ప్రాంతం హార్టికల్చర్‌హబ్‌గా మారిపోయింది. విధ్వంస పాలనతో నష్టపోయిన రాష్ట్రానికి మళ్లీ ప్రాణం పోస్తున్నాం. పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలతో రాయలసీమ బిజీగా మారింది. రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ అని చూపిస్తున్నాం. ఇంకా పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సజ్జన్ జిందాల్ సిద్ధంగా ఉన్నారు. రాబోయే రోజుల్లో సీమకు అన్నీ మంచి రోజులే. రాయలసీమలో ఎ÷-లాంట్ ఏర్పాటు చేస్తామని ముందే మాట ఇచ్చాం. గతంలో మోసపూరిత శంకుస్థాపనలు చూశాం. 2019 డిసెంబరులో ఒకసారి, 2023లో రెండోసారి భూమిపూజ చేశారు. తట్ట మట్టి అయినా తీశారా.. చిన్న భవనమైనా కట్టారా? అడ్డంకులన్నీ తొలగించుకొని వచ్చాం, 1100 ఎకరాల భూమి ఇచ్చాం. రెండు స్టేజీల్లో రెండు మిలియన్ టన్నుల ఉత్పత్తి జరగనుంది. జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ ఎ÷-లాంట్‌తో ఏపీ.. ఉక్కు రాష్ట్రంగా తయారవుతుంది. విశాఖ మాత్రమే కాదు.. రాయలసీమ కూడా ఉక్కుకు కేంద్రమవుతోందని సీఎం అన్నారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు

మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఒకప్పుడు రాయలసీమలో ఉన్న ఫ్యాక్షన్ సంస్కృతిని అంతం చేశామని, సీమలో పారాల్సింది రక్తం కాదు.. సాగునీరు. ఫ్యాక్షనిజం పోయినప్పటికీ, నేరాలు చేసేవాళ్లు రాజకీయాల్లోకి రావడం దురదృష్టకరం అన్నారు. విధ్వంసమే అజెండాగా పెట్టుకున్న ఒక వ్యక్తి రాష్ట్రానికి ఏం చేయగలరు. 2014లో అమరావతిని రాజధానిగా అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు, అయితే అధికారంలోకి వచ్చాక.. మూడు రాజధానులంటూ నవ్వులపాలు చేశారు. మావిగన్, విజయవాడ అంటూ మతిస్థిమితం లేని వ్యక్తిలా మాట్లాడుతున్నారు. రేపు ఇంకేమంటారో తెలియని పరిస్థితి. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుంది. రాష్ట్రంలో రౌడీ మూకలు, గంజాయి బ్యాచ్‌లకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తోంది. ఇలాంటి అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం.' అని సీఎం తెలిపారు.

# లిఫ్ట్ ఇరిగేషన్‌కు పూర్వ వైభవం

మొదటిపేజీ తరువాయి

పది సంవత్సరాలు పాటు నిర్వహణ పనుల కోసం 4,500 కోట్లతో టెండర్లు పిలుస్తున్నట్లు రామానాయుడు చెప్పారు.వైసీపీ పాలనలో ఇరిగేషన్ రంగానికి 18 వేల కోట్లు అప్పు పెట్టి వెళ్లిపోయాడన్నారు. పోలవరం డయాఫ్రమ్వాల్, అన్నమయ్య తదితర ప్రాజెక్టుల విధ్వంసానికి జగన్ కారకుడు అయ్యాడు అన్నారు. నిర్వహణ పనులు కోసం ఐదేళ్లలో వైసిపి 200 కోట్లు కేటాయిస్తే కూటమి ప్రభుత్వ హయాంలో రెండేళ్లలోనే 1200 కోట్లు ఖర్చు చేసినట్లు రామానాయుడు చెప్పారు. రాష్ట్రంలోని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల కింద 8.2 లక్షలు ఎకరాలు ఆయకట్టు ఉండగా గొడ్డలి పార్టీ విధ్వంసం వల్ల నాలుగు లక్షల ఎకరాలు మూత పడింది అన్నారు. వైకాపా హయాంలో మరమ్మత్తులకు ఒక రూపాయి కూడా ఖర్చు చేయకపోవడంతో లిఫ్ట్ స్కీములు మూతపడ్డాయి అన్నారు. రాష్ట్రంలో 1023 లిఫ్ట్ స్కీములు ఉంటే కేవలం 166 మాత్రమే పని చేస్తున్నాయని మంత్రి చెప్పారు. 2021 నుండి వేదాద్రి కంచల లిఫ్ట్ స్కీం పనిచేయపోవటానికి వైసిపి ప్రభుత్వ నిర్వాకమే కారణమని ఆయన అన్నారు. 15 కోట్లతో చేపడుతున్న ప్రస్తుత పునరుద్ధరణ పనులు పూర్తి అయితే జగ్గయ్య పేట, నందిగామ నియోజకవర్గాల్లోని 17,366 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించగలదన్నారు. 2014-19 టిడిపి ప్రభుత్వంలో, వేదాద్రి కంచల లిఫ్ట్ స్కీం నిర్వహణ కోసం, 5.36 కోట్లు ఖర్చు చేసి సాగునీరందించామని ఆయన గుర్తు చేశారు. 2027 ఖరీఫ్ సీజన్ నాటికి వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 5 ఏళ్ళ వైసిపి పాలనలో ఇరిగేషన్ రంగం విధ్వంస మైందనడానికి ఐడిసినే ప్రత్యక్ష ఉదాహరణ అని ఆయన ఉదహరించారు.

రాజధాని విషయంలో జగన్ మావిగన్ అంటూ మతిలేని మాటలు మాట్లాడుతున్నారు. పూటకో మాట, పేటకో మాట అన్న చందంగా ఉంది ఆయన తీరు అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా అమరావతిని ఆహ్వానించి అధికారంలోకి వచ్చాక, మూడు రాజధానులు అంటూ మూడుముక్కలాటాడారు అన్నారు. తెలంగాణకు హైదరాబాదు, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధాని నగరాలుగా ఉంటూ లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించి పెడుతున్నాయన్నారు. అలాగే అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ గా ముఖ్యమంత్రి రూపకల్పన చేశారన్నారు. ఫలితంగా ఏటా లక్ష కోట్లు రూపాయలు ఆదాయం వస్తుందన్నారు. ఈ లక్ష కోట్లతో 175 నియోజకవర్గాలను అభివృద్ధి చేయవచ్చు అన్నారు.కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని, ఎమ్మెల్యేలు శ్రీరామ్ తాతయ్య, తంగిరాల సౌమ్య, ఇరిగేషన్ సలహాదారు వెంకటేశ్వరరావు, ఐడీసీఎండి తిరుమల రావు, కెడిసి సిఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# అమరావతి అప్పుల భారం ప్రజలపైనే పడుతుంది: సజ్జల

మొదటిపేజీ తరువాయి

ప్రపంచస్థాయి రాజధాని అన్న చంద్రబాబు ఇప్పుడు మున్సిపాలిటీ అంటున్నారు. రాజధానికి ప్రభుత్వ భూమి ఉంటే మంచిదని వైఎస్ జగన్ అన్నారు. అమరావతి నేల రాజధానికి పనికిరాదని గతంలో చాలా మంది చెప్పారు. అమరావతి నేల కుంగిపోతుంది.. ఇది ప్రమాదకరం. అమరావతి పూర్తి చేయాలనే ఉద్దేశం చంద్రబాబుకు లేదు. వైఎస్ జగన్ అడిగిన ప్రశ్నలకు టీడీపీ నేతలు ఎక్కడైనా సమాధానం ఇస్తున్నారా? అంటూ సజ్జల ప్రశ్నించారు.'మావిగన్‌లో తక్షణ అభివృద్ధికి అవకాశం ఉంది. అమరావతి అప్పుల భారాన్ని రాష్ట్రం మోయలేదు. రైతులు ఇచ్చిన భూముల్లో లే అవుట్‌లు కూడా అభివృద్ధి చేయడం లేదు. లే అవుట్‌లు అభివృద్ధి చేయలేకపోతే రైతుల పరిస్థితి ఏంటీ?. అమరావతి కోసం అప్పు తెచ్చిన రూ.47 వేల కోట్లతో మెడికల్ కాలేజీలు, మచిలీపట్నం పోర్టు, హంద్రీనీవా కాలువ పూర్తి చేయొచ్చు. పాఠశాలలు దేవాలయాలు మాదిరిగా ఉండాలి. ఇప్పుడు ఎలా ఉన్నాయి?. ఛత్తీస్‌గఢ్ నయా రాయ్‌పూర్‌లో ఎవరుంటున్నారు?. చదరపు అడుగుకు రూ. 20 వేల ఖర్చు ఏంటీ? ఎక్కడైనా ఉందా?. ప్రశ్నిస్తే గొంతు నొక్కుతున్నారు.. భయపెడుతున్నారు' అని సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మావిగన్ అనగానే చంద్రబాబు ఉలిక్కిపడుతున్నారు. అమరావతికి, మావిగన్‌కు మధ్య తేడా ఏంటో వైఎస్ జగన్ పలుమార్లు చెప్పారు. దాని గురించే మరోసారి వైఎస్ జగన్ స్పష్టత ఇచ్చారు. చంద్రబాబు చెప్తున్న అమరావతి అసాధ్యమైనదని, దాంట్లో 10 శాతంతో మావిగన్ అవుతుందని చెప్పారు. మావిగన్ ఆలోచనతో చంద్రబాబుకు పడరానిచోట దెబ్బ పడుతోంది. మావిగన్ అనగానే.. గుంటూరు, విజయవాడ కూడా మావిగన్‌లో భాగమేనని చంద్రబాబు అంటున్నారు. అమరావతికోసం చంద్రబాబు పెట్టాలనుకుంటున్న రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టే ప్రాంతంలో విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం ఉన్నాయా?. కానీ మావిగన్‌లో విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం ఉన్నాయి. ఇప్పటికే వెస్టన్ బైపాస్ వచ్చింది. సహజంగానే అమరావతి అభివృద్ధి చెందుతుందని సజ్జల వివరించారు. ప్రభుత్వ భూమి అయితే రాజధానికి బెటర్ అని వైఎస్ జగన్ చాలా స్పష్టంగా చెప్పారు. అందరికీ అందుబాటులో రాజధాని ఉంటుందని ఆరోజు అన్నారు. అమరావతిలో అవినీతి, దోపిడీ, ఆర్థిక భారం.. ఈ అంశాలన్నీ చెప్పారు. రాష్ట్రంలో ప్రజల డబ్బును వృథా చేయొద్దన్నందుకు వైఎస్ జగన్‌పై పడుతున్నారు. మాట మార్చింది వైఎస్ జగన్ కాదు.. కూటమి నాయకులే. మూడు రాజధానుల ప్రతిపాదనలో అమరావతికీ చోటు ఉంది. అమరావతి ప్రాధాన్యతను తగ్గించలేదు. లెజిస్లేచర్ క్యాపిటల్‌గా ఆ ప్రతిపాదనలో చోటు ఉంది. పైగా రైతులకు మేలు చేసింది వైఎస్ జగనే. అమరావతిలో వర్టికల్ డెవలప్‌మెంట్ చేస్తున్నారు. భూమి ఉన్నప్పుడు వర్టికల్ డెవలప్‌మెంట్ ఎందుకు చేస్తున్నారు?. రూపాయి అయ్యే చోట వంద రూపాయలు ఎందుకు ఖర్చు చేస్తున్నారు?. ఆ డిజైన్లకు ఎంత డబ్బు పెట్టినా అవుతుందా?. ఏ పనీ చేయకపోయినా రూ.47 వేల కోట్ల అప్పులు తెచ్చారు. రూ.60 వేల కోట్ల పనులు అప్పగించేశారు. ఈ రూ.47 వేల కోట్లతో పోర్టులు, రాయలసీమ లిఫ్ట్, మెడికల్ కాలేజీలు, వెలిగొండ నిర్వాసితుల సమస్య, పోలవరం నిర్వాసితుల సమస్య, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్.. ఇవన్నీ కూడా పూర్తి చేయవచ్చని సజ్జల వివరణ ఇచ్చారు.

# గూగుల్ కంటే కుప్పం ప్రాజెక్టులే ఎక్కువ సంతోషాన్నిచ్చాయి

**కుప్పంలో రూ.9,322 కోట్ల విలువైన 27 పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన**

**అడిడాస్ షూస్, విమానాల తయారీ వంటి కీలక కంపెనీలతో వేల ఉద్యోగాలకు అవకాశం**

**శంకుస్థాపన రోజే ప్రాజెక్టుల ప్రారంభ తేదీలను ప్రకటించిన పారిశ్రామికవేత్తలు**

**దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతానని ముఖ్యమంత్రి హామీ**



"గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన చేసిన నాటి కంటే, ఇవాళ జరిగిన కార్యక్రమాలతోనే నాకు ఎక్కువ సంతోషంగా ఉంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పం రూపురేఖలను మార్చే భారీ పారిశ్రామిక ప్రగతికి శ్రీకారం చుట్టిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం గుడుపల్లె మండలం పొగురుపల్లిలో "స్వర్ణ కుప్పం.. పెట్టుబడుల వేదిక" పేరుతో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ వేదికపై నుంచి వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో, వేలాది మందికి ఉద్యోగాలు కల్పించే పలు కీలక ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.

ఒకప్పుడు మారుమూల ప్రాంతంగా ఉన్న కుప్పం, ఇప్పుడు అభివృద్ధి కేంద్రంగా మారుతోందని చంద్రబాబు అన్నారు. మొత్తం రూ.9,322 కోట్ల పెట్టుబడులతో 27 పరిశ్రమలు కుప్పంలో కొలువుదీరనున్నాయని ప్రకటించారు. ఫుట్‌వేర్ నుంచి విమానాల తయారీ వరకు వివిధ రంగాలకు చెందిన ప్రఖ్యాత కంపెనీలు తమ యూనిట్లను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాయి.

ఇందులో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్ అడిడాస్ ఫుట్‌వేర్ తయారీ యూనిట్‌కు సీఎం భూమిపూజ చేశారు. హ్వాసెంగ్ గ్రూప్ ఆధ్వర్యంలో రూ.899 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ పరిశ్రమ ద్వారా ఏకంగా 20,145 మందికి ఉపాధి లభించనుంది.

దేశంలోనే తొలి బ్యాటరీ అనోడ్ మెటీరియల్ ప్లాంట్‌కు కుప్పంలో శ్రీకారం చుట్టారు. అథా గ్రూప్ రూ.2,081 కోట్ల భారీ పెట్టుబడితో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుండగా, దీని ద్వారా 2,600 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఏ

వియేషన్ రంగంలోనూ కుప్పం తనదైన ముద్ర వేయనుంది. పయనీర్ క్లీన్ యాంప్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.150 కోట్ల పెట్టుబడితో టూ సీటర్ ట్రైనర్ విమానాల తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. దీనివల్ల 1,400 మందికి ఉపాధి దొరుకుతుంది.

వీటితో పాటు ఎంఏఎఫ్ క్లోతింగ్ (గార్మెంట్స్), న్యూట్రి ఫీడ్స్ (చికెన్ ప్రాసెసింగ్), ఫామ్ అమినో అగ్రిటెక్ (కర్కుమిన్ ఎక్స్‌ట్రాక్షన్) వంటి అనేక ఇతర పరిశ్రమల నిర్మాణాలకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా పరిశ్రమలకు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సహకారం అద్భుతంగా ఉందని పారిశ్రామికవేత్తలు ప్రశంసించారు. ప్రభుత్వ ప్రోత్సాహం చూశాక, పనులను మరింత వేగంగా పూర్తి చేయాలనే ఉత్సాహం కలుగుతోందని తెలిపారు. శంకుస్థాపన రోజే ప్రారంభోత్సవ తేదీలను నిర్దేశించుకుని పనిచేయాలని పారిశ్రామికవేత్తలకు సీఎం సూచించగా, వారు వేదికపై నుంచే తమ ప్రాజెక్టుల ప్రారంభ తేదీలను ప్రకటించడం విశేషం. అనంతరం ఆయా కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించిన సీఎం, వారి ఉత్పత్తులు, పనితీరు గురించి ఆరా తీశారు.

# ఎస్ఐఆర్ నిలిపేయండి..

మొదటిపేజీ తరువాయి

సూత్రాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ రాజకీయ ఉద్దేశాలతో జరుగుతోందని విపక్షాలు ఆరోపించాయి. సరైన పత్రాలు లేని పేదలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీల ఓటు హక్కు ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నాయి. లక్షలాది మంది నిజమైన ఓటర్లు జాబితాల నుంచి తొలగింపునకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశాయి.పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 27 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించారని లేఖలో పేర్కొన్నారు. 'లాజికల్ డిస్‌క్రిపెన్సీస్' పేరుతో ఈ తొలగింపులు జరిగాయని తెలిపారు. ఒక న్యాయ ట్రైబ్యునల్ పరిశీలించిన 1,777 కేసుల్లో 1,717 తొలగింపులు తప్పుగా జరిగాయని గుర్తించినట్లు వెల్లడించారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై కూడా ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయని విపక్షాలు తెలిపాయి. అవసరమైతే బ్యాలెట్ పేపర్ విధానాన్ని తిరిగి పరిశీలించాలని సూచించాయి. దీనిపై విస్తృత ప్రజా చర్చ జరగాలని కోరాయి.సీబీఐ, ఈడీ, ఎన్ఐఏ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను విపక్షాలపై రాజకీయ అస్త్రాలుగా ఉపయోగిస్తున్నారని ఆరోపించాయి. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేలా వ్యవస్థలను వినియోగిస్తున్నారని పేర్కొన్నాయి.రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత సుప్రీంకోర్టుదేనని లేఖలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తక్షణ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టును కోరారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పవన్ కల్యాణ్ భేటీ

మొదటిపేజీ తరువాయి

అంతకుముందు, పవన్ కల్యాణ్ మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో 'ఈగల్' విభాగం చీఫ్, సైబర్ క్రైమ్ ఐజీ ఆకే రవికృష్ణతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈగల్ విభాగానికి సంబంధించిన వార్షిక నివేదికను ఐజీ, పవన్‌కు అందజేశారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, సాధించిన ఫలితాలను నివేదికలో పొందుపరిచారు.అలాగే, సోషల్ మీడియాలో జరుగుతున్న వేధింపులు, ట్రోలింగ్, ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై సైబర్ క్రైమ్ విభాగం తీసుకుంటున్న కఠిన చర్యల గురించి పవన్ కల్యాణ్‌కు వివరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది.

## ఏపీ హైకోర్టుకు ముగ్గురు అదనపు న్యాయమూర్తులు..

మొదటిపేజీ తరువాయి

భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపుల అనంతరం రాష్ట్రపతి ఈ నియామకాలు చేపట్టినట్లు కేంద్రం తెలిపింది.ఈ ముగ్గురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం ఈ ఏడాది మే 4న జరిగిన సమావేశంలో ఆమోదించింది. అనంతరం నియామక ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలించింది.హైకోర్టు న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో ముందుగా సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పేర్లను ప్రతిపాదిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం వాటిని కేంద్రానికి పంపిస్తుంది. అనంతరం కేంద్రం పరిశీలించి ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయం తీసుకుంటుంది. అన్ని దశలు పూర్తైన తర్వాత రాష్ట్రపతి నియామక ఉత్తర్వులపై సంతకం చేస్తారు. అనంతరం కేంద్ర న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తుంది.

## రుషికొండ ప్రాజెక్టును అభివృద్ధికి చర్యలు

మొదటిపేజీ తరువాయి

లీజ్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ మోడల్‌లో రుషికొండ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి అవకాశం కల్పించనుంది. ఎంపికైన ప్రైవేట్ సంస్థ.. ఐదు భవనాల సముదాయాన్ని నిర్వహించనుంది. మొత్తం 9.8 ఎకరాల హిల్‌టాప్ ప్రాజెక్టును మోడల్‌లో ప్రభుత్వం వినియోగించనుంది. రుషికొండ దిగువ ప్రాంతంలో ఉన్న మరో 9 ఎకరాల భూమి అభివృద్ధికి కూడా అవకాశం కల్పించనుంది. హోటళ్లు, రిసార్టులు, పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఏపీటీడీసీ తెలిపింది. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యూయింగ్ ఏరియాలు, ఓపెన్ స్పేస్‌లు తప్పనిసరిగా ఉండేలా నిబంధనలు విధించింది. ప్రస్తుత భవనాలతో పాటు అదనపు అభివృద్ధికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది. రెండు ఖాళీ స్థలాల్లో మొత్తం 2,400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అభివృద్ధికి అవకాశం ఉండగా, అదనంగా సుమారు 4,800 చదరపు మీటర్ల వరకు జీప్లస్ 1 నిర్మాణాలకు అనుమతి ఇవ్వనుంది. సీఆర్‌జెడ్ నిబంధనలు, చట్టబద్ధ అనుమతుల ప్రకారమే అన్ని నిర్మాణాలు చేపట్టాలని ఏపీటీడీసీ స్పష్టం చేసింది. పెట్టుబడిదారుల ఆసక్తి, ప్రాజెక్టు వాణిజ్య సాధ్యాసాధ్యాలను ఇక్షుఎ ద్వారా అంచనా వేసి... అనంతరం ఆర్ఎఫ్‌పీ దశలో తుది ఎంపిక పక్రియ జరగనుంది. హోటల్ చైన్లు, రిసార్ట్ డెవలపర్లు, ఇన్‌ఫ్రాస్టక్చర్ కంపెనీల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏపీటీడీసీ వెల్లడించింది. హాస్పిటాలిటీ రంగంలో అనుభవం ఉన్న సంస్థలకే అర్హత

కల్పించనున్నట్లు తెలిపింది. మార్చి 31, 2025 నాటికి పాజిటివ్ నెట్‌వర్త్ తప్పనిసరి అని పేర్కొంది. ఇక్షుఎ దాఖలుకు చివరి తేదీ జులై 10 సాయంత్రం 5 గంటలుగా నిర్ణయించారు. తుది లీజ్ నిబంధనలు, ఆదాయ భాగస్వామ్యం తదితర అంశాలను ఖీఈఖ దశలో ఖరారు చేయనున్నట్లు ఏపీటీడీసీ వెల్లడించింది.

## అమర్‌నాథ్ యాత్రికులకు మోడీ శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి

అనుభూతిని ఇస్తుంది. ఈ సంవత్సరం యాత్రకు సిద్ధమవుతున్న భక్తులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.' అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ యాత్ర భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ఒక శాశ్వతమైన అధ్యాయమని ప్రధాని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా సనాతన సంస్కృతిని అనుసరించే లక్షలాది మంది భక్తులు ప్రతి ఏటా బాబా అమర్‌నాథ్ ఆశీస్సుల కోసం జమ్మూ కశ్మీర్‌కు వస్తుంటారని గుర్తుచేశారు. వివిధ ప్రాంతాలు, విభిన్న భాషలు, భిన్నమైన ఆచారాలు ఉన్నప్పటికీ.. మహాదేవుని ఆశీస్సులు పొందాలనే ఒకే ఒక సంకల్పంతో భక్తులంతా ఇక్కడికి తరలివస్తారని, ఈ రెండు నెలల కాలంలో బాబా బర్ఫానీ పవిత్ర సన్నిధిలో భారతదేశ 'భిన్నత్వంలో ఏకత్వం' అనే అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుందని మోదీ అన్నారు. ఈ యాత్ర సజావుగా సాగడానికి అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్, జమ్మూ కశ్మీర్ పోలీస్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు ఆరోగ్య కార్యకర్తలు, పరిపాలనా అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది యాత్ర సందర్భంగా భక్తులందరూ తమ జీవితంలో ఐదు ముఖ్యమైన సంకల్పాలను స్వీకరించాలని ప్రధాని పిలుపునిచ్చారు. అమర్‌నాథ్ యాత్ర మార్గంలో ఎక్కడా చెత్తాచెదారం వేయకుండా, పరిశుభ్రత నియమాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. వాతావరణ మార్పులు, వర్షాల నేపథ్యంలో జారే మార్గాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, పరిపాలనా యంత్రాంగం ఇచ్చే ఆదేశాలను, ట్రాఫిక్ నిబంధనలను, భద్రతా సూచనలను పూర్తిగా అంకితభావంతో పాటించాలని సూచించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు, యాత్రికులు తమ ప్రయాణ ఖర్చులలో కనీసం 10 శాతం మొత్తాన్ని జమ్మూ కశ్మీర్‌లోని స్థానిక ఉత్పత్తులను కొనుగోలుకు కేటాయించాలి. ఇది అక్కడి కుటుంబాలకు, యువతకు ఉపాధినిస్తుందన్నారు. రక్షాబంధన్ పండుగతో ముగిసే ఈ యాత్ర ముగింపు సందర్భంగా.. 'ఏక్ పేడ్ మా కే నామ్' అమ్మ పేరిట ఒక మొక్క ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలన్నారు. దేశమే ప్రథమమనే భావనతో, మన బాధ్యతలను ఏడాది పొడవునా నిజాయితీగా నిర్వర్తిస్తూ, 'వికసిత్ భారత్' నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలి. చివరగా, భక్తులందరి ప్రయాణం సుఖమయంగా, సురక్షితంగా, ఆధ్యాత్మికంగా సాగాలని ప్రధాని ఆకాంక్షించారు.

# అప్పులపై అబద్ధాలు

మొదటిపేజీ తరువాయి

కోట్లు దాటుతుందన్నారు. జూపల్లి ఒక మాట చెబుతున్నాడు, రేవంత్ రెడ్డి ఇంకో మాట చెబుతున్నాడు. ఇప్పుడు రాజీనామా ఎవరు చేయాలి? అని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించాడు. పూటకో సవాల్.. రోజుకో అడ్రస్‌లా మంత్రి జూపల్లి కృష్ణారావు తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. మంత్రి జూపల్లి సవాళ్లు నిన్నే చూశాం.. ఏమైందో అందరికీ తెలుసు. తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పింది ఆయనే. వెంటనే మాట మార్చి గన్‌పార్క్‌కు వెళ్లారు. గన్‌పార్క్‌కు వెళ్లకుండా పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు. చర్చకు కేసీఆర్ రావాలని ఇప్పుడు అంటున్నారు. జూపల్లి వాట్సప్‌లో లేఖ పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాళ్లు చేసిన అప్పులు లేఖలో రాశారు. తాము వచ్చాక రూ.1.77లక్షల కోట్లు అప్పు చేశామని జూపల్లే చెప్పారు. ఆర్‌బీఐ వద్ద తెచ్చిన ఎఫ్ఆర్‌బీఎం అప్పులు మొత్తం చెబుతా. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.1.86లక్షల కోట్లు. ఆర్‌బీఐ తెచ్చిన అప్పులోనే తేడాలు చెప్పారు. ఏం చేయాలో అర్థంకాక డ్యామేజ్ కంట్రోల్ చేసుకుంటున్నారు' అని హరీశ్‌రావు విమర్శించారు.

ప్రజా రిపబ్లిక్ — ప్రతి అక్షరం ప్రజల కోసం — RNI No:/2023/87888
శనివారం 4 జులై 2026

## అధిక లోడుతో వెళ్తున్న ఆటోను నిలిపివేసి డ్రైవర్‌కు కౌన్సిలింగ్

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు కర్నూలు తాలూకా సీఐ తేజమూర్తి**




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 3)**
జిల్లాలో రహదారి భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ఓ ఆటోను కర్నూలు తాలూకా సీఐ తేజమూర్తి గుర్తించి నిలిపివేశారు. అనంతరం ఆటోలో ఉన్న అదనపు ప్రయాణికులను సురక్షితంగా దింపించి, ఆటో డ్రైవర్‌తో పాటు ప్రయాణికులకు రహదారి భద్రతపై కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ తేజమూర్తి మాట్లాడుతూ, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వల్ల రోడ్డు ప్రమాదాల ముప్పు గణనీయంగా పెరుగుతుందని హెచ్చరించారు. మోటారు వాహనాల చట్టాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, భద్రతా ప్రమాణాలను అనుసరిస్తూ వాహనాలు నడపాలని సూచించారు.
నిబంధనలు ఉల్లంఘిస్తూ అధిక లోడుతో వాహనాలు నడిపే డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలందరూ రహదారి భద్రతా నియమాలను పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అంగరంగ వైభవంగా గుమ్మనూరు లో ధ్వజస్తంభ ప్రతిష్ట

**ముఖ్య అతిథులుగా గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు**







**చిప్పగిరి, జూలై, 3,( రిపబ్లిక్ న్యూస్)** మండల పరిధిలోని స్వగ్రామమైన గుమ్మనూరులో శ్రీ బసవేశ్వర స్వామి దేవాలయం నందు శుక్రవారం నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట అంగరంగ వైభోగంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,మరియు కుటుంబ సభ్యులు,గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం ఆలయ అర్చకులు పూజల మధ్య వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన కుటుంబ సభ్యులు,సోదరులు,శ్రీనివాసులు నారాయణస్వామి యువ నేత గుమ్మనూరు ఈశ్వర్ తోపాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లవ్ జర్నీ వెబ్ సిరీస్ ప్రారంభం

**-జులై 6న ప్రారంభం**




**మంత్రాలయం, జులై, 3,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**హీరో హీరోయిన్ మధ్య జరిగిన ప్రేమ కథ ఆధారంగా వెబ్ సిరీస్ ద్వారా చిత్రం నిర్మించిన ట్లు డైరెక్టర్ సోనూ శివం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రాయర విలాస్ లాడ్జిలో వెబ్ సిరీస్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమాలో హీరో హీరోయిన్ లుగా వినోద్ రెడ్డి, మేఘన రెడ్డి లు నటిస్తున్నారని అయితే వారి నిజ జీవితంలో జరిగిన ప్రేమ కథనే నేను వ్రాసినట్లు తెలిసిందన్నారు. కేవలం పది రోజుల్లో మూవీని పూర్తి చేసినట్లు తెలిపారు. పూరీ జగన్నాథ్ గారి దగ్గర పని చేసిన డైరెక్టర్ సోనూ శివం భార్య భర్త లైన మమ్మల్ని తెరపైకి తేవడానికి కృషి చేశారని హీరో వినోద్ రెడ్డి తెలిపారు. ఎన్నో కట్టుబాట్లతో ఇంటికే పరిమితం చేసే కాలంలో అత్త మామలైన యశోద నాగిరెడ్డి లు తనను ప్రోత్సహించినట్లు హీరోయిన్ మేఘనారెడ్డి తెలిపారు. హీరో తండ్రి సినీ ప్రొడ్యూసర్ నాగిరెడ్డి తో ఉన్న మంచి స్నేహం ఉన్న కారణంగా హీరో ను సినీ రంగంలోకి దింపామని వారి కుటుంబ సభ్యులతో సాన్నిహిత్యం ఉందని ముఖ్య అతిథిగా పాల్గొన్న రూపా జగదీష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ వసంత కుమార్ విలన్ పాత్రధారి గురుతేజ ఇతర పాత్ర దారులు పాల్గొన్నారు.




# ముమ్మరంగా సార్ సర్వే కార్యక్రమం



**మంత్రాలయం, జులై, 3,(ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**మంత్రాలయం నియోజకవర్గం కేంద్రం లోని ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్ ) సర్వే ముమ్మరంగా కొనసాగుతుందని మంత్రాలయం తెలుగుదేశం ఎంపిటిసి మేకల వెంకటేష్ తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా బూత్ లెవెల్ అధికారులు, ఎంపిటీసి వెంకటేష్, ప్రతి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ, అవసరమైన మార్పులు, చేర్పులు నమోదు చేస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరించి తమ వివరాలను సరిచూసుకోవాలని వారు సూచించారు. కూటమి నాయకులు,నరసింహ, రాఘవేంద్ర, తలారి నరసప్ప,తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు దామరేకుల రవి ని

# ఘనంగా సన్మానించిన పిఆర్టియు నాయకులు




**పాములపాడు జులై 3 రిపబ్లిక్ న్యూస్.:-**మండల కేంద్రమైన పాములపాడులోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ స్కూల్ అసిస్టెంట్ (సైన్స్) గా పనిచేస్తూ, 30-06-2026 న పదవీ విరమణ చేసి, నేడు ఘనంగా సన్మానం పొందటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పి ఆర్ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వై.కరుణానిధి మూర్తి, పాములపాడు మండల విద్యాధికారి డి.బాలాజీ నాయక్, ఎంఈఓ-2 బి.గోపాల్, పిఆర్టియు నంద్యాల జిల్లా అధ్యక్షుడు ఎన్.వి.భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్.చాంద్ బాష, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై.రాంపక్కి రెడ్డి, డైట్ కాలేజ్ సీనియర్ లెక్చరర్ సురేష్ కుమార్, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు సయ్యద్.ఇబ్రహీం, ఎస్.వి. రామిరెడ్డి, మధుసూదన్ రావు, పూర్వపు ఆత్మకూరు మండల విద్యాధికారి జానకిరామ్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు రాజేశ్వరమ్మ , వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.
దామరేకుల రవి 30 సంవత్సరాల ఉపాధ్యాయ జీవితంలో ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు.
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా, పి ఆర్ టి యు సంఘ నాయకుడిగా ఆయన సేవలు, ఆయన విద్యార్థులకు అందించిన సహాయం ఈ సందర్భంగా తెలియజేశారు.
అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయనను పాఠశాల ఉపాధ్యాయ బృందం, పి ఆర్ టి యు నాయకులు, ఉపాధ్యాయులు, బంధు మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు సుమియన్, పాములపాడు మండల అధ్యక్షుడు ఎ.సాంబ శివుడు, వెలుగోడు మండల అధ్యక్షుడు సయ్యద్.మొయినుద్దీన్, పి ఆర్ టి యు జిల్లా నాయకులు వి. వెంకటసుబ్బయ్య, రామేశ్వర రెడ్డి, మహేశ్వర రావు, మరియు పాములపాడు జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ కలబండి.రాజశేఖర్, హైమావతి, శారద, మనోరంజని, స్వామి శేఖర్, దామరేకుల రవి, సుబ్బనాయక్, రాంప్రసాద్, నజీర్ భాష, శ్రీనివాసులు, ఖాజా హుస్సేన్, ద్రాక్షాయని బాయి, సుహాసిని, చిన్న భారతి, శివ నాగలక్ష్మి, జయలత, విజయబాబు, ఏ.సుధాకర్, మల్లిక, రవీంద్ర నాయుడు, రమణి బాయి, మురళి రంగారెడ్డి, రామకృష్ణ, భవిత పాఠశాల ఉపాధ్యాయులు శంషుద్దీన్, రామమూర్తి, మరియు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా అభివృద్ధిలో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు భాగస్వామ్యం కావాలి

**ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో సోషల్ మీడియా పాత్ర ఎంతో కీలకం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, జులై 3 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా అభివృద్ధిలో సోషల్ మీడియా ఇన్ఫియెన్సర్ల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా జిల్లా అభివృద్ధిపై సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో అతి పురాతనమైన పుణ్యక్షేత్రాలు అహోబిలం, నవనందులు, యాగంటి, మహానంది, ఓంకారం, శ్రీశైలం, అహోబిలం, మద్దిలేటి స్వామి టెంపుల్, నందవరం చౌడేశ్వరిదేవి టెంపుల్, కొత్తూరు సుబ్బరాయుడు టెంపుల్ వంటి అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయన్నారు. మన పుణ్యక్షేత్రాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొనే విధంగా సోషల్ మీడియా ప్రమోట్ చేయాలన్నారు. నంద్యాల జిల్లాలో 49 వేల పైచిలుకు హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో ముఖ్యంగా ఖర్జూరం, ఆపిల్, డ్రాగన్ ఫ్రూట్స్ జిల్లాలో ప్రయోగాత్మకంగా సాగు చేయడం జరుగుతుందని వీటి మీద కూడా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.
ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ అప్రోచ్ లో హార్టికల్చర్ అగ్రికల్చర్, పశుసంవర్ధక శాఖ,ఫుడ్ ప్రాసెసింగ్ కు సంబంధించిన యాక్టివిటీస్ పై అవగాహన కల్పించాలన్నారు.
జిల్లాలోని వెలుగోడు రిజర్వాయర్, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గురించి ప్రమోట్ చేయాలన్నారు.
నంద్యాల జిల్లాలో ప్రతి ఒక్కరూ పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దేందుకు సోషల్ మీడియా కృషి చేయాలన్నారు. ఈ పథకం ద్వారా ఆదాయం పెరగడంతో పాటు పొల్యూషన్ నివారించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకునేందుకు దోహదపడుతుందన్నారు. ఒకసారి ఇంటి పై కప్పులపై సోలార్ ప్యానల్ పెట్టుకుంటే 25 ఏళ్ల వరకు విద్యుత్ సమస్య ఉండదన్నారు. ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అయితే ప్రభుత్వానికి అమ్మవచ్చు
కరెంటు పోతుందనే టెన్షన్ ఉండదు పీఎం సూర్య ఘర్ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.
నంద్యాల జిల్లాలో 4,లక్షల మంది స్వయం సహాయక సంఘ సభ్యులు ఉన్నారని వీరి చేతివృత్తులను ప్రజల్లోకి తీసుకెళ్లి వీరికి మరింత జీవనోపాధి కలిగించే విధంగా సోషల్ మీడియా ప్రచారం చేయాలన్నారు.
నంద్యాల జిల్లాలో రాంకోస్ సిమెంటు ఫ్యాక్టరీ విస్తరణ పనులు మరియు అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ లాంటి మెగా ఫ్యాక్టరీల వలన జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. జలధార జల హారతి మరియు వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రీమియర్ ద్వారా వచ్చే ఫలితాలను కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రధానమంత్రి ప్రసంసించిన మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లను తదితర ఫుడ్ డ్రస్సింగ్ యూనిట్లను మరియు నల్లమల హనీని, నన్నారిని పాండురంగాపురం జిప్ బ్యాగుల పై ప్రజలకు అవగాహన కల్పించాలి.

**ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకోవాలి**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకునేటట్లు సోషల్ మీడియా అవగాహన కల్పించాలన్నారు. పరిశుభ్రత అనేది ఒక్కరోజు లేదా ఒక్క నెలలో జరిగే కార్యక్రమం కాదని, అది ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారాలని తెలిపారు. మన రాష్ట్రాన్ని, జిల్లాను, మండలాన్ని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోగలమన్నారు. పరిశుభ్రత లోపిస్తే అనేక ఆరోగ్య, పర్యావరణ సమస్యలు ఎదురవుతాయని పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సోషల్ మీడియా ప్రచారం చేయాలన్నారు. నంద్యాల జిల్లాను రాష్ట్రంలోనే అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు మన జిల్లా యొక్క ప్రగతి గురించి సోషల్ మీడియా ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు.

# విద్యా ప్రమాణాల మెరుగుదలకు తొలి స్టేక్‌హోల్డర్స్ సమావేశం విజయవంతం

**కర్నూలు పట్టణ, గ్రామీణ, కల్లూరు మండలాల నుంచి కీలక సూచనలు -జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికకు మార్గం**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 3)**
జిల్లాలో విద్యా రంగంలోని కీలక సూచికల (కీలక సూచికలు)పై సమగ్ర అధ్యయనం నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హై లెవల్ కమిటీ కార్యక్రమంలో భాగంగా కర్నూలు పట్టణ, కర్నూలు గ్రామీణ, కల్లూరు మండలాల తొలి స్టేక్‌హోల్డర్స్ సమావేశం జిల్లా పరిషత్‌లోని ఎంఆర్సీ హాల్‌లో విజయవంతంగా జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ (ఏపీసీ) ఎన్.బి. లోకరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యా ప్రమాణాల మెరుగుదలకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను గుర్తించి వాటికి ఆచరణాత్మక పరిష్కారాలు రూపొందించేందుకు ఇటువంటి సమావేశాలు దోహదపడతాయని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, సభ్యులు, తల్లిదండ్రులు అందించిన సూచనలు జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సమావేశంలో ప్రవేశాలు, పునాది అక్షరాస్యత-సంఖ్యాజ్ఞానం (ఎఫ్ఎల్ఎన్), అభ్యసన ఫలితాలు, ఉపాధ్యాయుల సామర్థ్యాభివృద్ధి, పాఠశాల మౌలిక వసతులు, పాలన, సమాజ భాగస్వామ్యం, పాఠశాల తనిఖీలు తదితర అంశాలపై థీమాటిక్ వర్కింగ్ గ్రూపులు స్టేక్‌హోల్డర్లతో విస్తృతంగా చర్చించి విలువైన అభిప్రాయాలు, సూచనలు సేకరించాయి. సెక్టోరల్ అధికారులు తమకు కేటాయించిన అంశాలపై ఫీడ్‌బ్యాక్‌ను నమోదు చేసి జిల్లా స్థాయి విశ్లేషణకు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పట్టణ, గ్రామీణ, కల్లూరు మండలాల ఎంఈఓలు, ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ ప్రతినిధులు, తల్లిదండ్రులు, సెక్టోరల్ అధికారులు, థీమాటిక్ వర్కింగ్ గ్రూపుల సభ్యులు, విద్యాశాఖ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
సమావేశంలో సేకరించిన సమాచారం ఆధారంగా జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) రూపొందించి అమలు చేస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. సుధాకర్ తెలిపారు.

# పార్కుల నిర్వహణపై నగరపాలక సంస్థ కఠిన నిబంధనలు

**అనుమతి లేకుండా నిర్వహణ, కట్టడాలు, వాణిజ్య కార్యకలాపాలకు నో నిబంధనలు ఉల్లంఘిస్తే బాధ్యతలు రద్దు: కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 3)**
కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని పార్కుల నిర్వహణలో పారదర్శకత, నాణ్యత, ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు కట్టుదిట్టమైన నిబంధనలు అమలు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. నగరపాలక కార్యాలయంలో పార్కుల విభాగ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. పార్కులు ప్రజల విశ్రాంతి, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ముఖ్యమైనవని పేర్కొన్న కమిషనర్, వాటిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగించడం, స్వరూపాన్ని మార్చడం, ఇష్టానుసారంగా నిర్వహించడం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే పార్కుల నిర్వహణ బాధ్యతలు చేపట్టిన అపార్ట్మెంట్ అసోసియేషన్లు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు, స్వచ్ఛంద సంస్థలు నగరపాలక సంస్థ నుంచి తప్పనిసరిగా వ్రాతపూర్వక అనుమతి పొందాలని సూచించారు. కొత్తగా నిర్వహణ బాధ్యతలు చేపట్టాలనుకునే సంఘాలు కూడా అధికారులను సంప్రదించాలని కోరారు. పార్కుల్లో శాశ్వత లేదా తాత్కాలిక కట్టడాలు నిర్మించడం, సమావేశాలు, శుభకార్యాలు, వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించడం, అనుమతి లేకుండా పెయింటింగ్‌లు వేయడం, మొక్కలను తొలగించడం, ప్రజల వినియోగానికి ఆటంకం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే నిర్వాహకులపై చర్యలు తీసుకోవడంతో పాటు వారికి అప్పగించిన పార్కుల నిర్వహణ బాధ్యతలను వెంటనే రద్దు చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. నగరంలోని ప్రతి పార్కు పరిశుభ్రంగా, పచ్చదనంతో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ కృష్ణలత, హార్టికల్చర్ ఏడీ ప్రతాప్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ పైన అవగాహన కల్పిస్తున్న యూనిట్ ఇన్చార్జ్ బండారు పురుషోత్తం



**అనంతపురం/ గుంతకల్ జూలై 0 2 (రిపబ్లిక్ న్యూస్ )**



గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం గారి ఆదేశాల మేరకు గుంతకల్ మండల ఇన్చార్జి శ్రీ గుమ్మనూరు నారాయణస్వామి గారి సూచనలతో ఈరోజు బుగ్గ సంఘుల గ్రామంలో ఎస్ ఐ ఆర్ పైన అవగాహన కల్పిస్తు ఆలాగే ఓటర్ ఫారం ను ఎలా నింపాలో చెప్పుతూ ఆలాగే ఓటర్ ఫారం వెరిఫికేషన్ చేస్తూఈ కార్యక్రమం లో బి ఎల్ ఓ ప్రమీల గారు ఎంపీడీవో గారు డిప్యూటీ తహసీల్దార్ గారు వారితో కలిసి మండల వైస్ ప్రెసిడెంట్ రామాంజనేయులు గారు గుంతకల్లు నియోజకవర్గం అధికారప్రతినిధి యూనిట్ ఇంచార్జి బండారి పురుషోత్తం మరియు కూటమి ప్రభుత్వం నాయుకులు పాల్గొన్నారు.

## శానిటేషన్ విసిట్ చేసిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి




**అనంతపురం /గుంతకల్ జూలై 02 (రిపబ్లిక్ న్యూస్ )**
గుంతకల్ పురపాలక సంఘం 14 వ వార్డు రాజేంద్ర నగర్ మరియు మెయిన్ రోడ్ ఏరియా నందు మరియు మస్తానయ్య దర్గా దగ్గర శానిటేషన్ విసిట్ చేసి అతర్వాత ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ ను ఆహార పదార్థాలు గూర్చి వాటి యొక్క పరిశుభ్రత గురించి పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మిదేవి మరియు మున్సిపల్ సిబ్బంది.

## బి ఎల్ ఎ లతో కలిసి విద్యానగర్ లో సర్ కార్యక్రమంలో పాల్గొన్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి,





**రైల్వేకోడూరు జూలై 3 రిపబ్లిక్ న్యూస్.** రైల్వే కోడూరు మండల పరిధిలోని కే బుడుగుంట పల్లి పంచాయతీ స్థానిక విద్యానగర్ 77 పోలింగ్ కేంద్రంకు సంబంధించి శుక్రవారం నాడు బి ఎల్ ఏ మరియు బిఎల్ఓ లతో కలిసి వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున వైసీపీ రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు, డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సర్ కార్యక్రమానికి ఓటర్లకు ఇబ్బందులు తరచకుండా ఎన్యుమరేషన్ పత్రాలను అప్లికేషన్ పత్రాలను రాయలేని వారికి సహాయ సహకారాలు అందిస్తూ ఓటర్ల పేర్లు గల్లంతు కాకుండా దూర దృష్టితో ఆలోచించి ఓటర్లకు తనదైన శైలిలో సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించి భరత్ కుమార్ రెడ్డి స్పందిస్తూ ఈ సర్ ప్రోగ్రాం నిర్వహించడం బాగా జరుగుతుందని అందులో భాగంగా కొన్ని లోటుపాట్లు ఉన్నప్పటికీ వాటిని సవరించాలని పలుమార్లు అధికారులు దృష్టికి కూడా తీసుకోవడం జరిగిందని అంతేకాకుండా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓటర్లు తమ ఓటు కి సంబంధించి ఇస్తున్నటువంటి ఎన్యూమరేషన్ పత్రాలను సరిగ్గా పరిశీలించి వాటిపై సంతకాలు చేసి సంబంధిత బిఎల్ఓ లకు అందించడం ద్వారా మీ యొక్క ఓటు హక్కును తొలగిపోకుండా ఈ యొక్క సర్ ప్రక్రియ కార్యక్రమం దోహదపడుతుందని ఆయన ప్రజలకు వివరించారు. ప్రజలకు ఓటు హక్కు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా దగ్గరుండి అన్ని చర్యలు తీసుకుంటున్నామని భరత్ కుమార్ రెడ్డి తెలియజేశారు రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ఓటు హక్కు దుర్వినియోగం కాకుండా సద్వినియోగం అయ్యేందుకు వైఎస్ఆర్సిపి అన్ని విధాల ప్రజలకు దగ్గరుండి సహాయ సహకారాలను అందిస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు

## ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షల సాయం



**అనంతపురం/ గుత్తి, జూలై 3: (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి మండలం ధర్మపురం గ్రామంలో శుక్రవారం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) పథకం కింద పక్కా ఇళ్ల మంజూరుకు అర్హుల ఎంపిక కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, పథకం కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.39 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.
అదనంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధిదారులకు రూ.27 వేల కూలీ చెల్లింపులు, మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేస్తారని చెప్పారు. అలాగే ఇంటి నిర్మాణం కోసం డ్వాక్రా మహిళలకు బ్యాంకుల ద్వారా పావలా వడ్డీపై రూ.80 వేల వరకు రుణం అందుబాటులో ఉంటుందని వివరించారు.
అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలను సమర్పించి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# అర్జీల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చేలా సేవలు అందించాలి**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 3)**
ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు.పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండల కేంద్రంలో నిర్వహించిన "ఒక నెల ఒక గ్రామం" కార్యక్రమం నాలుగో పర్యటనలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రీ-ఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ కేసులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీల పరిష్కారంపై అధికారులు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో పరిష్కారం జరగడం లేదని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.అర్జీలలో అధిక శాతం భూమి సంబంధిత సమస్యలే ఉన్నాయని, రెవెన్యూ అధికారులు చొరవ తీసుకుని పరిష్కారం దిశగా కృషి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు తుగ్గలి మండలంలో నిర్వహించిన నాలుగు పిజిఆర్ఎస్ కార్యక్రమాల్లో మొత్తం 300 అర్జీలు వచ్చాయని, అందులో 105 అర్జీలను పరిష్కరించగలిగామని కలెక్టర్ తెలిపారు.రీ-సర్వేలో ఎక్స్‌టెంట్ వేరియేషన్, 22-ఎకు సంబంధించిన అర్జీలు అధికంగా వస్తున్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమయం పట్టే అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పెట్టుకుని ఒక నెల లేదా ఒకటిన్నర నెలలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, డిఆర్డిఏ పీడీ రమణారెడ్డి, డీపీఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లు మండల కేంద్రంలోశ్రీ శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి నూతన గాలిగోపురం ధ్వజస్తంభం

**జయ విజయాల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాటసాని దంపతులు**



**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ, ఆంజనేయ స్వామి దేవస్థానంలో నూతన రాజగోపురం, ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆయన సతీమణికాటసానిఉమామహేశ్వరమ్మ ఓర్వకల్లు మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ, ఆంజనేయ స్వామి దేవస్థానంలో వైభవంగా నిర్వహించిన నూతన రాజగోపురం, ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని పాణ్యం నియోజకవర్గ ప్రజల సుఖశాంతులు, సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండలనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల తలసరి ఆదాయం రూ.3 లక్షలకు పెంచడమే లక్ష్యం

**అర్హులందరికీ బ్యాంకు రుణాలు వేగవంతంగా అందించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 3)**
జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా బలహీన వర్గాలు, రైతులు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి బ్యాంకర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం), వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఆమె ఈ సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుతం ఉన్న తలసరి ఆదాయాన్ని రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచడమే ఈ ఏడాది ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్య సాధనలో బ్యాంకర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, నిర్దేశించిన గడువులోపు రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.
పెండింగ్‌లో ఉన్న వివిధ ప్రభుత్వ పథకాల రుణ దరఖాస్తులను జూలై 10లోపు, మిగిలిన వాటిని ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా కెనరా బ్యాంక్, ఏపీజీబీ, ఎస్‌బీఐ బ్యాంకులు తమ పరిధిలోని దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలని సూచించారు.
వ్యవసాయం, పశుసంవర్ధక రంగాల్లో రూ.1 నుంచి రూ.2 లక్షల వరకు ఉండే చిన్న రుణాలకు కూడా సిబిల్ స్కోర్ నిబంధనలను కఠినంగా అమలు చేయడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వెనుకబడిన ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటంతో పాటు పేద రైతులు, గ్రామీణ ప్రజల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మానవీయ కోణంలో వ్యవహరించాలని, అవసరమైన చోట నిబంధనల్లో సడలింపులు కల్పించాలని బ్యాంకర్లకు సూచించారు.కౌలు రైతులు, సీసీఆర్సీ కార్డు దారులు, స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాల పంపిణీపై ప్రత్యేకంగా చర్చించారు. జాయింట్ లయబిలిటీ గ్రూపుల (జెఎల్‌జీ) ఏర్పాటు ద్వారా జూలై 15లోపు అర్హులైన కౌలు రైతులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ, మెప్మా అధికారులను ఆదేశించారు.మత్స్యకార రంగాభివృద్ధికి ఈ ఏడాది జిల్లాలో భారీ లక్ష్యాలు నిర్దేశించుకున్న నేపథ్యంలో ఫిషరీస్ కార్డులు ఉన్న ప్రతి అర్హుడికి అవసరమైన రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు.
లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసిన బ్యాంకులకు ప్రభుత్వ నిధుల డిపాజిట్ల రూపంలో ప్రోత్సాహం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.
ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, పశు సంవర్ధక శాఖ జేడీ హేమంత్ కుమార్, ఏపీఎంఐపీ పీడీ సుధాకర్‌తో పాటు వివిధ బ్యాంకుల రీజినల్ మేనేజర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రకాశ్‌రెడ్డి పై హత్యాయత్నం అవాస్తవం

**అమిలినేని సురేంద్రబాబు, పరిటాల శ్రీరామ్, ఎంఎస్ రాజు**



**అనంతపురం రామ్ నగర్, జూలై 03,( రిపబ్లిక్ న్యూస్ ):**
శింగనమల నియోజకవర్గం బండమీదపల్లి సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాన్ని హత్యాయత్నంగా చిత్రీకరిస్తూ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని టీడీపీ నేతలు అమిలినేని సురేంద్రబాబు, పరిటాల శ్రీరామ్, ఎంఎస్ రాజు సంయుక్తంగా ఖండించారు. శుక్రవారం సాయంత్రం రామ్ నగర్ లోని ఎస్సార్ గ్రాండ్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.

**హత్యాయత్నం చేశారన్న ఆరోపణలు పూర్తిగా కల్పితం**
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గన్‌మెన్‌లను తిరిగి పొందేందుకు, రాజకీయ సానుభూతి సంపాదించు కోవడానికే ప్రమాదాన్ని హత్యాయత్నంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 27 ఏళ్లుగా ఎస్ఆర్సీ సంస్థ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా మంచి పేరుతో పనిచేస్తోందని, కేవలం టిప్పర్‌పై ఎస్ఆర్సీ పేరు ఉందనే కారణంతోనే తమ సంస్థను లక్ష్యంగా చేసుకుని ప్రకాశ్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తమ టిప్పర్‌తో హత్యాయత్నం చేశారన్న ఆరోపణలు పూర్తిగా కల్పితమని, స్టాంపుల వ్యవహారంలోనూ తమపై తప్పుడు ప్రచారం చేశారని, ఆ అంశాన్ని సీబీఐకి అప్పగించామని పేర్కొన్నారు. గతంలోనూ లారీ ప్రమాదాలను రాజకీయ నాటకాలుగా మార్చుకున్న ప్రకాశ్‌రెడ్డి ఇప్పుడు కూడా అదే తరహా డ్రామా ఆడుతున్నారని, హత్యా రాజకీయాలు చేస్తున్నది తాముకాదని, ప్రకాశ్‌రెడ్డేనని ఆరోపించారు.

**అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే ఆరోపణలు**
1991లో తమ షాపులను తగలబెట్టడం, టిప్పర్లపై రాళ్లు వేసి దాడులు చేయించడం వంటి ఘటనలను ప్రజలు మరిచిపోలేదన్నారు. రోడ్లపై సహజంగా జరిగే ప్రమాదాన్ని కుట్రగా చిత్రీకరించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని, జాయింట్ వెంచర్లతో భారీ ప్రాజెక్టులు చేపడుతున్న సంస్థ ఒక వ్యక్తిని చంపడానికి కుట్రలు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా జిల్లాకు నీరు రావడంలో ఎస్ఆర్సీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. నారా లోకేష్‌పై మాట్లాడే స్థాయి ప్రకాశ్‌రెడ్డికి లేదని, గన్‌మెన్‌ల కోసం నీచ రాజకీయాలకు దిగజారారని, వైసీపీలోని అంతర్గత విభేదాలను కప్పిపుచ్చుకునేందుకే టీడీపీ నాయకులపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మహేశ్వరరెడ్డి కుటుంబం, భర్తను కోల్పోయిన మహిళలపై ప్రకాశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమని, ప్రజలను, పార్టీని మోసం చేయడం ప్రకాశ్‌రెడ్డికి అలవాటైందని, హత్యా రాజకీయాల సంస్కృతి వైసీపీ కుటుంబానిదేనని ఆరోపిస్తూ, దమ్మంటే ముఖాముఖి చర్చకు రా... నువ్వు ఏం పీకలేవు అంటూ అమిలినేని సురేంద్రబాబు సవాల్ విసిరారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
శనివారం 4 జులై 2026

## సర్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### ఎంపీడీవో ప్రభాకర్ నాయక్



**అనంతపురం/ గుత్తి, జులై 3: (రిపబ్లిక్ న్యూస్)**గుత్తి మండలం వన్నెదొడ్డి గ్రామ సచివాలయంలో జరుగుతున్న సర్ (ఎస్ఐఆర్) వెరిఫికేషన్ ప్రక్రియను శుక్రవారం ఎంపీడీవో ప్రభాకర్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెరిఫికేషన్ పనుల పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇప్పటివరకు సర్ వెరిఫికేషన్ ప్రక్రియ 37.11 శాతం పూర్తయిందన్నారు. నిర్ణీత గడువులోగా వంద శాతం వెరిఫికేషన్ పూర్తి చేసేలా బీఎల్వోలు మరింత వేగంగా పనిచేయాలని సూచించారు.
ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్వోలకు అందజేయాలని కోరారు. ప్రతి ఓటరు వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేసి వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బీఎల్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్లాట్, ఏపీ లాసెట్‌లో సత్తా చాటిన గ్రంధి సత్య దీపక్

### - నంద్యాల జిల్లా నుంచి రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు

### - దీపక్ ను అభినందించిన కుటుంబ సభ్యులు, మిత్రులు




**మహానంది, జులై 3, (రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లా నంద్యాల పట్టణానికి చెందిన గ్రంధి సత్య దీపక్ దేశవ్యాప్త జూరు పరీక్షల్లో అర్హత సాధించి జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం IIULER గోవా (NLU Goa)లో సీటు దక్కించుకున్నారు. వరప్రసాద్, శశికళ దంపతులకు కవల పిల్లలు కాగా గ్రంధి సత్య దీపక్ రాష్ట్రస్థాయి ఇస్రా ఎూాఔజజులో 138వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. దేశంలోని ప్రముఖ ప్రైవేట్ లా కళాశాల BITS Law School (ముంబై) లోనూ సీటు దక్కించుకొని జిల్లా పేరు నిలబెట్టాడు. రాష్ట్ర, దేశస్థాయిలో గుర్తింపు పొందిన గ్రంధి సత్య దీపక్ కు నంద్యాల పట్టణ వాసులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## లోక్ అదాలత్‌తో తక్షణమే న్యాయం

### ఈ నెల 11న జాతీయ లోక్ అదాలత్ -పెండింగ్ సివిల్ కేసులను రాజీతో పరిష్కరించుకోవాలి

### శాశ్వత లోక్ అదాలత్ చైర్ పర్సన్ ఐ. శైలజాదేవి







**అనంతపురం జులై 03,(రిపబ్లిక్ న్యూస్):**కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా సామరస్యంగా పరిష్కరించుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని శాశ్వత లోక్ అదాలత్ చైర్ పర్సన్ ఐ. శైలజాదేవి పిలుపునిచ్చారు. ఈ నెల 11న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో రాజీకి వస్తే వివాదాలు చిటికెలో పరిష్కారమవుతాయని తెలిపారు. ఆసుపత్రులు, పారిశుధ్యం, విద్య, తాగునీటి సరఫరా, బీమా, రియల్ ఎస్టేట్ తదితర ప్రజా సేవలకు సంబంధించిన వివాదాలను శాశ్వత లోక్ అదాలత్ పరిధిలో పరిష్కరించుకునే అవకాశం ఉందని వివరించారు. జూనియర్ సివిల్ కోర్టులు, జిల్లా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను, ముఖ్యంగా సివిల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకుని త్వరగా ముగించుకోవాలని కక్షిదారులకు సూచించారు.ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించినప్పుడే లోక్ అదాలత్ సేవలు మరింత మందికి చేరువవుతాయని పేర్కొన్నారు. వివరాల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 15100ను సంప్రదించవచ్చన్నారు. లోక్ అదాలత్ అవార్డుపై చట్టపరమైన అభ్యంతరాలు ఉంటే హైకోర్టును ఆశ్రయించే వెసులుబాటు ఉందని శైలజాదేవి తెలిపారు.

## అనుమతి లేని కైరో ప్రాక్టిక్ క్లినిక్‌లపై దాడులు

### నాలుగు కేంద్రాలు సీజ్ .. నిర్వాహకులకు హెచ్చరిక

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి. దేవి



**అనంతపురం క్రైమ్, జులై 03,(రిపబ్లిక్ న్యూస్):**



ప్రభుత్వ అనుమతులు లేకుండా కైరో ప్రాక్టిక్ చికిత్స పేరుతో వైద్య సేవలు అందిస్తున్న క్లినిక్‌లపై జిల్లా యంత్రాంగం శుక్రవారం మెరుపు దాడులు నిర్వహించింది. కలెక్టర్‌కు అందిన ఫిర్యాదుల మేరకు అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి. దేవి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టి నగరంలోని నాలుగు క్లినిక్‌లను సీజ్ చేశారు. అందులో భాగంగానగరంలోని రెండవ రోడ్, సప్తగిరి సర్కిల్, కళ్యాణదుర్గం రోడ్డు, సాయినగర్ మొదటి క్రాస్‌లో కైరో ప్రాక్టిక్ పేరుతో క్లినిక్‌లు నిర్వహిస్తూ దీర్ఘకాలిక వ్యాధులు, మోకాళ్ల నొప్పులు తదితర సమస్యలకు చికిత్స చేస్తామని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండానే రోగుల నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసి వైద్య సేవలు అందిస్తున్నారన్న ఫిర్యాదులపై తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే విధంగా వైద్య సేవలు అందించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి. దేవి హెచ్చరించారు. దాడుల్లో డిప్యూటీ మాస్ మీడియా అధికారి లక్ష్మీనారాయణ, ఆరోగ్య విద్యాధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడు నిజమైన హీరో

### :పుల్లెల రమేష్ బాబు.




**రైల్వే కోడూరు జులై 3 రిపబ్లిక్ న్యూస్.**
మతి లేని సజ్జల రామకృష్ణారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిజమైన హీరో అని శుక్రవారం గంటలలో విలేకరులకు తెలియజేశాను, సజ్జల రామకృష్ణారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేస్తున్నారని మీ ధోరణి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పుల్లెల రమేష్ బాబు తీవ్రంగా విమర్శించారు
వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి చంద్రబాబు నాయుడుని సినిమాలోని విలన్స్ తో పోల్చాడు అతని అవేకానికే నిదర్శనమని సినిమాలోని విలన్లు చాలామంది వారికి ఉన్నది ప్రజలకు పెట్టి పోగొట్టుకొని నిరుపేదలైన వారు చాలామంది ఉన్నారు అది సజ్జలు రామకృష్ణారెడ్డికి తెలియదేమో, చంద్రబాబు నాయుడు నిజమైన హీరో రాష్ట్రం పట్ల, ప్రజల పట్ల ,చిత్తశుద్ధి ,నిబద్ధత ,కలిగిన నాయకుడు .రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా, ప్రజల సంక్షేమ ఊపిరిగా, భావితరాలకు భారతదేశంలో అత్యున్నత స్థానమే కల్పించడమే తన లక్ష్యంగా, ముందు చూపుతో ముందుకు దూసుకువెళుతున్న బుల్లేటె సి బి యన్,
సజ్జల అంటున్నారు, అమరావతి ఆపదమే ఆయన ఉద్దేశమని మాట్లాడు ఆపడం కాదు, జరిగించడమే ఆయన కల ఆయన ఉద్దేశం రైతుల భూములు లాగేసుకున్నారు అంటున్నారు ఎవరి దగ్గరైనా భూములు లాక్కున్నట్టుగా మీరు నిరూపించగలరా?మేము సవాల్ చేస్తున్నాం ,లోకేష్ బాబు తిట్టిన బూతులు నేను ఎవరి నోట్లో నుండి వినలేదు అన్నారు లోకేష్ బాబు బూతులు తిట్టినట్టుగా రెండు పదాలు మీరు నిరూపించగలరా?? అని చాలెంజ్ చేశారు , అబద్ధాలు చెప్పంగా చెప్పంగా నిజాలు అయిపోతాయని ఇలాంటి మాటలు మాట్లాడడానికి మీరంతా సిద్ధపడ్డారు , నిద్రాహారాలు మాని అహర్నిషలు రాష్ట్రం కోసం పనిచేసేవారిని ఇలా మాట్లాడతారా యువత కోసం రాష్ట్రం కోసం మీ దగ్గర నుంచి పారిపోయిన కంపెనీలు కొత్త కొత్త కంపెనీలను తీసుకొని వచ్చి తిరిగి మన రాష్ట్రంలో ఉంచడానికి వారు ప్రయత్నం చేస్తున్న సంగతి మీరు తెలియదా,! ఎండి ఎప్పుడు కూర్చుందు ఎవరైనా సంతోషంగా వచ్చి ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు ఇలాంటి పరిస్థితుల్లో ఇలా మాట్లాడడానికి మీకు నోరు ఎలా వస్తుంది
జగన్మోహన్ రెడ్డికి బుద్ధి బుర్ర పనిచేయడం లేదా మావిగన్ వర్సెస్ అమరావతి నినాదంతో ఎన్నికల్లోకి వస్తాం అంటున్నాడు వచ్చిన ఆ 11 సీట్లు కూడా పోగొట్టుకోవాలనుకుంటున్నారా కనీసం ప్రతిపక్ష హోదా కోసం ప్రయాస పడరా ఇలాంటి మాటలు మాట్లాడితే ఎవరైనా మీకు ఓట్లు వేస్తారా? ఏంటయ్యా బాబు మీరంతా ఇలా తయారయ్యారు అని విలేకరుల సమావేశంలో సజ్జలను ఎద్దేవా చేశాడు. ఈ కార్యక్రమంలో డెడ్ సర్పంచ్ మురళీధర్ గౌడ్ ,రామచంద్రయ్య, బొబ్బిలి రాజేష్ ,ఉమేష్ చంద్రయ్య ,రాజు, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు..

# జన్మదినం .. సేవకు అంకితం





### నిత్యసురభి ట్రస్ట్ చైర్మన్ నిర్మల మురళి

**అనంతపురం సంక్షేమం, జులై 03,(రిపబ్లిక్ న్యూస్):**
ఆర్భాటాలకు దూరంగా జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో సార్థకం చేసుకున్నారు నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి. ఆమె జన్మదినాన్ని పురస్కరించుకుని హెచ్ఎల్‌సీ కాలనీలోని దయానంద గురుకులంలో నివాసముంటున్న 40 మంది విద్యార్థులకు 30 రకాల నిత్యావసర వస్తువులతో పాటు టవళ్లను పంపిణీ చేశారు.

**విలువలను అలవర్చుకుంటే సమాజాభివృద్ధికి దోహదపడతాయి**

ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. నిర్మలమురళి మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తని, వారు ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం సమాజం నుంచి సహాయం పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో మరింత మంది పేదలు, నిరుపేదలకు చేయూతనిచ్చే స్థాయికి చేరుకోవాలని సూచించారు. చిన్నప్పటి నుంచే సేవాభావం, మానవత్వం, క్రమశిక్షణ వంటి విలువలను అలవర్చుకుంటే సమాజాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.తల్లిదండ్రులు జన్మనిస్తే, గురువులు జీవితానికి దిశానిర్దేశం చేస్తారని, అందువల్ల వారిని ఎల్లప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. తన జన్మదినాన్ని ఆర్భాటంగా జరుపుకోవడం కంటే అవసరంలో ఉన్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు. పేదలకు, అనాథలకు సేవ చేయడంలో లభించే సంతృప్తి అమూల్యమని, భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని చెప్పారు.దయానంద గురుకులం ప్రతినిధులు ట్రస్ట్ సేవలను అభినందిస్తూ, విద్యార్థులకు అందించిన నిత్యావసర వస్తువులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో దయానంద ఆవాసం కార్యదర్శి జగదీశ్, సభ్యుడు ఆర్. హిమకర్, నిర్వాహకులు ప్రభాకర్, పద్మావతి, భాగ్యలక్ష్మి, ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఆయాలకు నియామక పత్రాలు పంపిణీ

### ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్





**అనంతపురం/ఉరవకొండ, జులై 03,(రిపబ్లిక్ న్యూస్):**
ఉరవకొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఐదు మండలాలకు చెందిన అంగన్‌వాడీ ఆయాలకు శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నియామక పత్రాలు అందజేశారు. ఎంపికైన 23 మందిలో 19 మందికి నియామక పత్రాలు అందించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేసిన కుక్కర్లను కూడా పంపిణీ చేశారు.

**నియమితులైన ఆయాలు నాణ్యమైన సేవలు అందించాలి**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే సేవలు అత్యంత కీలకమని అన్నారు. నూతనంగా నియమితులైన ఆయాలు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వం మహిళలు, చిన్నారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు.కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సాజిదా, ఉరవకొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ డాక్టర్ బి.ఎన్. శ్రీదేవి, సూపర్‌వైజర్లు అరుణ, అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# దళితులపై దాడులకు నిరసనగా సంతకాల సేకరణ

### రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై వైసీపీ నేతల విమర్శలు







**అనంతపురం ప్రతినిధి, జులై 03,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచార ఘటనలు పెరుగుతున్నాయని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి విస్తృతంగా సంతకాలు సేకరించి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేస్తామని పార్టీ నాయకులు తెలిపారు.ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజనాథ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, మాజీ మేయర్ వసీం, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

**దళితుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై వరుసగా దాడులు, హత్యలు, అత్యాచారాలు, సామాజిక వివక్ష ఘటనలు చోటుచేసుకుంటున్నా ప్రభుత్వం సమర్థవంతంగా స్పందించడం లేదని ఆరోపించారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంతో పాటు నిందితులపై వేగంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు.దళితుల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. సేకరించిన సంతకాలను ప్రభుత్వానికి సమర్పించి దళితుల రక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరనున్నట్లు పేర్కొన్నారు.
కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని సంతకాలు చేశారు.

# పార్లమెంట్ సమావేశాలపై కసరత్తు !

**జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ నెలాఖరులో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లోనే మరోమారు మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను పెట్టే యోచనలో కేంద్రం ఉంది. అయితే గత సమావేశాల్లో ఈ రెండు బిల్లులు వీగిపోయాయి. అయినా కేంద్రం తన పట్టును విడవకుండా ముందుకు సాగాలన్న యోచన లో ఉంది. ఈ బిల్లులు పాస్ కావాలంటే మూడోవంతు మెజార్టీ అవసరం. అందుకుత తగ్గ కసరత్తు
చేస్తున్నట్లుగా ఉంది. ఇదే సందర్భంలో అన్ని పార్టీలతో చర్చించే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. అందరి అభిప్రాయాలను తీసుకుని ముందుకు సాగాలన్న ఆనవాయితీని బిజెపి ఎప్పుడో విడనాడింది. గతంలో సమస్యలు లేదా బిల్లులకు సంబంధించి ముందస్తు అఖిపలక్ష సమావేశాలు జరిగేవి. కానీ అలాంటి ఆనవాయితీని బిజెపి పాటించడం లేదు. దాదాపు 12 ఏళ్లుగా ఏకాభిప్రాయ సాధనలో మోడీ ఏనాడూ ప్రయత్నం చేయలేదు. ఇకపోతే ఏం జరుగుతుందో కూడా ప్రతిపక్షాల ఊహకు కూడా అందడం లేదు. ఈ క్రమంలో రేపటి బిల్లులను ఎప్పుడు, ఎలా ప్రవేశ పెడతారన్నది కేవలం మోడీ, అమిత్ షాలకు మాత్రమే తెలిసి ఉంటుంది. కేంద్రమంత్రులు, బిజెపి నేతలకు కూడా వీటిపై సమాచారం ఉండకపోవచ్చు. ఇలా గోప్యత పాటించడం వల్ల వచ్చే లాభం ఏమిటన్నది కూడా వారికే తెలుసు. ఇకపోతే పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 20 నుంచి ప్రారంభం కావచ్చని చూచాయగా తెలుస్తోంది. ఇదే సమయంలో సమావేశాలకు



ముందుగానే మంత్రివర్గ పునర్వ్యస్థీకరణ ఉంటుందని సమాచారం వస్తోంది. దీంతో ఎవరు ఉంటారు, ఎవరు పోతారన్న లెక్కల్లో ఎంపిలు ఉన్నారు. ఇది కూడా మోడీ, అమిత్ షాల కనుసన్నల్లోనే జరుగుతుందనడంలో సందేహం లేదు. అందుకే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంటే దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందుగానే ఈ మార్పులు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని, కొన్ని కీలక మంత్రిత్వ శాఖల్లో కొత్త నాయకులకు చోటు కల్పించడమే లక్ష్యంగా ప్రధాని మోడీ వ్యూహరచన చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. వరుసగా ప్రధాని మోడీ, అమిత్ షాలు వేర్వేరుగా రాష్ట్రపతిని కలవడం ఈ వార్తలకు బలం చేకూరింది. బీజేపీ సంస్థాగత బృందంలో కూడా నితిన్ నబిన్ నేతృత్వంలో సమూల మార్పులు చేసేందుకు పార్టీ అగ్ర నాయకత్వం జాబితాను ఖరారు చేసింది. ప్రభుత్వంతో పాటు పార్టీలో కూడా సమర్థులైన వారికి బాధ్యతలు అప్పగించే దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రభుత్వ పనితీరును మరింత వేగవంతం చేసేందుకు పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు ఉండబోతున్నాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విద్యాశాఖ బాధ్యతలు అప్పగించి, ఆ స్థానంలో శక్తికాంత దాస్‌ను తీసుకురావచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అనురాగ్ ఠాకూర్ తిరిగి మంత్రివర్గంలోకి వచ్చే అవకాశం బలంగా ఉంది. పరీక్షల లీకేజీలు, ఆర్థిక సవాళ్ల నేపథ్యంలో సమర్థవంతమైన నాయకత్వం అవసరమని ప్రధాని భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ధర్మేందర ప్రధాన్‌ను తప్పించే అవకాశాలు కూడా లేకపోలేదు. మరోవైపు పంకజ్ చౌదరి, హర్ష్ మల్హోత్రా వంటి మంత్రులు పార్టీ సంస్థాగత బాధ్యతల్లోకి వెళ్లగా, జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్ బిట్టు స్థానాల్లో కొత్త ముఖాలను కేబినెట్‌లోకి తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్,పంజాబ్ రాష్ట్రాల నుంచి మరికొందరు సమర్థ నేతలను మంత్రివర్గం లోకి తీసుకునే అవకాశం ఉంది. బెంగాల్‌లో మెరుగైన ఫలితాలు సాధించిన నేపథ్యంలో అక్కడి ఎంపీలకు ప్రాధాన్యత దక్కవచ్చు. శివసేన రెబెల్ వర్గం నుంచి ఒకరిద్దరికి, ముఖ్యంగా శ్రీకాంత్ షిండేకు అవకాశం లభించవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆప్ రెబెల్ ఎంపీలు రాఘవ్ చద్దా లేదా అశోక్ మిట్టల్
పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. రానున్న రోజుల్లో జరగనున్న కీలక రాజకీయ పరిణామాల నేపథ్యంలో, ఈ మార్పులు దేశ రాజకీయాలపై ప్రభావం చూపనున్నాయి. కేంద్రంలో ఎన్డీఏ సర్కార్ త్వరలో కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉండడంతో ఉభయ తెలుగురాష్ట్రాల్లోనూ మార్పులు ఉండవచ్చు.ముఖ్యంగా తెలంగాణలో ఉన్న ఇద్దరిలో మార్పు ఉంటుందా అన్న చర్చకూడా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్‌కు మరో కేంద్రమంత్రి పదవి దక్కనుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే టిడిపి నుంచి ఇద్దరు, బిజెపి నుంచి ఒక్కరు కేబినేట్‌లో ఉన్నారు. ఇప్పటికే ఏపీ నుండి ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, మరో అదనపు పదవిని టీడీపీకి కేటాయించే యోచనలో బీజేపీ ఉన్నట్లు సమాచారం. ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి బలంగా ఉండటంతో, కేంద్రంలో మరిన్ని అవకాశాలు దక్కేలా చంద్రబాబు వ్యూహరచన చేస్తున్నారు. ఒకవేళ మూడో పదవి వస్తే, అది టీడీపీ ఖాతాలోకే వెళ్తుందా లేక జనసేనకు వెళుతుందా, లేక బిజెపికే వెళుతుండా అన్నది చూడాలి. పరిణామం రాష్ట్ర అభివృద్ధికి, కేంద్రంతో సత్సంబంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని పార్టీ నేతలు ఆశిస్తున్నారు. మరోవైపు, సామాజిక సమీకరణాలను బట్టి నిర్ణయం తీసుకుంటే పరిస్థితి మారవచ్చు. మహిళా కోటాలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేరును కూడా అధిష్టానం పరిశీలించే అవకాశం ఉంది. కొత్త వారికి అవకాశం ఇస్తారా లేదా అనుభవజ్ఞుల వైపు మొగ్గు చూపుతారా అనేది వేచి చూడాలి. బిజెపికే ఇస్తే మహిళా ఎంపి పురంధేశ్వరికి ఛాన్స్ దక్కవచ్చని అనుకుంటున్నారు. ఒకవేళ ప్రాంతీయ సమతుల్యత పాటిస్తే, ఉత్తరాంధ్ర లేదా రాయలసీమ ప్రాంతాలకు ప్రాధాన్యత పెరిగే ఛాన్స్ ఉంది. మంత్రి పదవి దక్కితే ఏపీకి కేంద్ర నిధులు, ప్రాజెక్టుల విషయంలో మరిన్ని ప్రయోజనాలు చేకూరతాయని పార్టీ భావిస్తోంది. మొత్తంగా ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలు, మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లుల వ్యవహారంతో పాటు మంత్రివర్గ విస్తరణ అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది. రానున్న రోజుల్లో దీనిపై స్పష్టత రానుంది. బిజెపి వ్యూహం ఎలా ఉందన్నది కూడా తెలియనుంది.

# ప్రమాదంలో తక్షశిల పురావస్తు సంపద

### ఆందోళన వ్యక్తం చేసిన యునెస్కో -అక్కడ చేపట్టిన పనులను ఆపాలని పాక్‌కు ఆదేశం

**ఇస్లామాబాద్,జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
అవిభక్త భారతదేశంలో తక్షశిల ఓ విశ్వవిద్యాలయం. ఆర్య చాణక్యుడు అక్కడ ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయం అప్పట్లోనే ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. అయితే భారత్‌పై విదేశీ దండయాత్రల్లో దీనిని కూడా ధ్వంసం చేశారు. చివరు దేశ విభజనలో అది పాక్ భూభాగంలోకి వెళ్లింది. ఇప్పుడు అక్కడి పురావస్తు సంపద ప్రమాదంలో పడిందని యునెస్కో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పాకిస్థాన్‌లోని ప్రాచీన పురావస్తు క్షేత్రం తక్షశిలలో ప్రభుత్వం చేపట్టిన సంరక్షణ పనులపై యునెస్కో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న ఈ చారిత్రక కట్టడాల్లో చేపట్టిన పనులు అసలు నిర్మాణాల ప్రామాణికత, చారిత్రక విలువను దెబ్బతీసేలా ఉన్నాయని హెచ్చరించింది. ఈ మేరకు పనులను వెంటనే నిలిపివేయకపోతే తక్షశిలను 'వరల్డ్ హెరిటేజ్ ఇన్ డేంజర్' జాబితాలో చేర్చడంతో పాటు, అవసరమైతే ప్రపంచ వారసత్వ హోదానూ రద్దు చేస్తామని పాకిస్థాన్ అధికారులను హెచ్చరించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువడ్డాయి. పంజాబ్ ప్రావిన్స్‌లోని రావల్పిండి జిల్లాలో ఉన్న తక్షశిల.. దక్షిణాసియాలోనే అత్యంత ప్రాచీన బౌద్ధ విద్యా కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. మెసోలిథిక్ కాలానికి చెందిన గుహ, నాలుగు ప్రాచీన పట్టణాల అవశేషాలు, బౌద్ధ విహారాలు, మసీదు, మదరసా వంటి
నిర్మాణాలతో ఈ ప్రాంతం విశేష చారిత్రక ప్రాధాన్యం కలిగి ఉంది. భారత ఉపఖండంలోని పట్టణ నాగరికత అభివృద్ధికి తక్షశిల ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోందని యునెస్కో పేర్కొంటోంది. ఈ ఏడాది మార్చిలో ఓ సందర్శకుడు తక్షశిలలో జరుగుతున్న పనులకు సంబంధించిన ఫొటోలు, వివరాలను ప్యారిస్‌లోని




పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి కార్యాలయానికి పంపించాడు. అసలు రాతి గోడలను తొలగించి కొత్త నిర్మాణాలు చేపట్టడం, పాత గోడల ఎత్తు పెంచడం వంటి చర్యలు చారిత్రక కట్టడాల ప్రామాణికతకు విఘాతం కలిగిస్తున్నాయని ఆయన ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులతో జూన్ 12న యునెస్కో ప్రతినిధులు, పాకిస్థాన్ పురావస్తు శాఖ, జాతీయ వారసత్వ మంత్రిత్వ శాఖ అధికారులు కలిసి తక్షశిల మ్యూజియాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మొహ్రా మొరాదు, సిర్కాప్ ప్రాంతాల్లో చేపట్టిన పనులకు సంబంధించిన పూర్తి సాంకేతిక పత్రాలను పంజాబ్ పురావస్తు శాఖ సమర్పించలేకపోయినట్లు సమాచారం. అంతేకాకుండా ప్రపంచ వారసత్వ కట్టడాల గోడలను సిమెంట్‌తో నిర్మించడం, పురాతన గోడల స్థానంలో కొత్త రాతి నిర్మాణాలు చేపట్టడం, గోడల ఎత్తును పెంచడం వంటి చర్యలు యునెస్కో నిబంధనలకు విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. పాత రాళ్లకు, కొత్త నిర్మాణ సామగ్రికి మధ్య స్పష్టమైన తేడా కనిపిస్తోందని తెలిపారు. ప్రపంచ వారసత్వ కట్టడాల్లో ఇటువంటి మార్పులు చేయడం తీవ్ర ఉల్లంఘనగా పరిగణిస్తామని యునెస్కో స్పష్టం చేసింది. దీంతో తక్షశిల ప్రపంచ వారసత్వ హోదా ప్రమాదంలో పడే అవకాశం ఉందని, ఇదే పరిస్థితి కొనసాగితే 'డేంజర్ లిస్ట్'లో చేర్చడంతో పాటు అవసరమైతే జాబితా నుంచి పూర్తిగా తొలగించే అవకాశమూ ఉందని హెచ్చరించింది. ప్రస్తుతం మరో 24 చారిత్రక ప్రాంతాలకు ప్రపంచ వారసత్వ హోదా పొందేందుకు పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాలపైనా ఈ వివాదం ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ ఆరోపణలను పంజాబ్ పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ మాలిక్ జహీర్ అబ్బాస్ ఖండించారు. ప్రస్తుతం జరుగుతున్నవి 'పునర్నిర్మాణ పనులు కావు.. సంరక్షణ చర్యలు మాత్రమే' అని ఆయన స్పష్టం చేశారు. శిథిలావస్థకు చేరుతున్న నిర్మాణాలను మరింత దెబ్బతినకుండా కాపాడటం, వాటి అసలు స్వరూపాన్ని సంరక్షించడమే లక్ష్యమని చెప్పారు. ఈ మేరకు చేపట్టిన పనులను వెనక్కి తీసుకోవాల్సిన అవసరం లేదని పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ మాలిక్ జహీర్ అబ్బాస్ పేర్కొన్నారు.

# ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కీలక అడుగు

### శంగవరపుకోటలో వర్చువల్‌గా ప్రారంభించిన చంద్రబాబు

### రాష్ట్ర అభివృద్ధికి కీలకం అన్న హోంమంత్రి అనిత

**విజయనగరంజులై 3 (రిపబ్లిక్ న్యూస్)** ఏపీలో ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కీలక అడుగు పడింది. శుక్రవారం జిల్లాలోని శృంగవరపుకోట మండల పరిధిలో ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణానికి కడప జిల్లా జమ్ములమడుగు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు, పెట్టుబడులు రావాలన్నారు. రైతులకు భూమికి ఉన్న సంబంధం – తల్లికి బిడ్డకు ఉన్న సంబంధం లాంటిదని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మొదటి దశలో 535 ఎకరాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కు వస్తుందని చెప్పారు. వివిధ పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు 45 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయని మంత్రి వెల్లడించారు. ఎస్.కోట నియోజకవర్గం రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందనుందని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో ఎర్ర బస్సు రానిచోట, ఎయిర్‌పోర్టు ఎలా వస్తుందని జగన్ అన్నారని.. ఇప్పుడు భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర నుంచి గతంలో వలసలు వెళ్లేవారని.. ఇప్పుడు ఉత్తరాంధ్రకే వివిధ ప్రాంతాలవారు వలసలు వచ్చే పరిస్థితి ఉందని అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లలిత కుమారి, ఎమ్మెల్సీలు రఘురాజు, శ్రీనివాస్ నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, అధికారులు హాజరయ్యారు.

----

# అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

### హెచ్చరించిన వాతావరణ శాఖ

**విశాఖపట్టణం,జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**



ఉత్తర, పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్ష కురిసే అవకాశం ఉందని, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో తేలిక నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. వాయవ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది రాబోయే రెండు, మూడు రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందన్నారు. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం మేఘావృతమైన వాతావరణంతో శ్రీకాకుళం, పోలవరం, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు.

--------

# విదేశీ పేరున్నంత మాత్రాన హిందువు కాదంటే ఎలా

### మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు

**చెన్నై,జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**




మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. విదేశీ పేరు, పౌరసత్వం ఉన్నంత మాత్రాన హిందూ గుర్తింపును నిరాకరించలేమని తేల్చి చెప్పింది. హిందూ మతాన్ని స్వీకరించడానికి ఎలాంటి సర్టిఫికెట్లు, ప్రత్యేక వేడుకలు అవసరం లేదని మద్రాస్ హైకోర్టు అభిప్రాయపడింది. ఈ మేరకు తమిళనాడు దేవాదాయ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ, అమెరికా పౌరురాలు లారా ఫ్రాన్సెస్ అయ్యంగార్‌ను హిందూ భక్తురాలిగానే పరిగణించాలని ఆదేశించింది. లారా ఫ్రాన్సెస్‌ను 'అమెరికన్ క్రైస్తవ మహిళ'గా పేర్కొంటూ తమిళనాడు దేవాదాయ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. విదేశీయులు అనగానే క్రైస్తవులని అంచనా వేయడం తప్పు అని తెలిపింది. మనఃస్ఫూర్తిగా మతాన్ని ఆచరిస్తూ, హిందూ జీవన విధానాన్ని పాటిస్తే వారు హిందువులే అవుతారని స్పష్టం చేసింది. ఈ మేరకు తంజావూరు ఆలయంలో హిందూ మహిళలకు ఉండే అన్ని పూజా, దర్శన హక్కులు అమెరికన్ మహిళకు కూడా వర్తిస్తాయని తేల్చి చెప్పింది. ఆగమ శాస్త్రాలు, ఆలయ నిబంధనలకు లోబడి విదేశీ హిందూ భక్తురాలికి సమాన హక్కులు కల్పించాలని మద్రాస్ హైకోర్టు హుకుం జారీ చేసింది.

# నేడు అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం

### జూలై4న 13 రాష్ట్రాల సమాహారంగా అమెరికా ఏర్పాటు

**వాషింగ్టన్,జులై 3 (రిపబ్లిక్ న్యూస్)**
అగ్రరాజ్యం అమెరికా జూలై4న స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటోంది.
అమెరికాకు 1776లో స్వాతంత్ర్యం లభించింది. మరి అంతకుముందు అది ఒకే దేశంగా ఉండేది కాదు! బ్రిటిష్ పాలనలోని 13 వలస రాజ్యాల సమాహారంగా ఉన్న ప్రాంతం తదుపరి ప్రత్యేక దేశంగా, అమెరికాగా అవతరించింది. 'ప్రాతినిధ్యం లేనిదే పన్ను లేదు' అనే నినాదంతో ఈ రాజ్యాలన్నీ బ్రిటిష్ పాలనకు ఎదురు తిరిగాయి. చివరకు 1776 జులై 4న పదమూడు వలస రాజ్యాలు స్వాతంత్ర్యం ప్రకటించుకొని.. అన్నీ కలిసి అమెరికాగా అవతరించాయి. అమెరికాలో ప్రస్తుతమున్న రాష్ట్రాల సంఖ్య 50. కానీ స్వాతంత్ర్యం వచ్చేనాటికి అట్లాంటిక్ తీరంలోని 13 రాష్ట్రాలు మాత్రమే అందులో భాగంగా ఉండేవి. అనేక కొనుగోళ్లు, యుద్ధాలు, ఒప్పందాలతో మిగతా రాష్ట్రాలను వాషింగ్టన్



దక్కించుకుంది. 1803లో ఫ్రాన్స్ నుంచి లూసియానాను కొనుగోలు చేసింది. దాంతో దేశ భూభాగం దాదాపు రెట్టింపైంది. 1819లో స్పెయిన్ నుంచి
ఫ్లోరిడా దక్కింది. టెక్సాస్ తొలుత స్వతంత్ర దేశంగా ఏర్పడి.. 1845లో అమెరికాలో విలీనమైంది. మెక్సికోతో యుద్ధం తర్వాత అమెరికాలో కాలిఫోర్నియా, ఆరిజోనా, నెవాడా, ఉటా చేరాయి. 1867లో రష్యా నుంచి అలాస్కాను కొనుగోలు చేశారు. 1959లో హవాయి 50వ రాష్ట్రంగా మారింది. భౌగోళిక విస్తరణెళి అమెరికా ఆర్థిక, సైనిక శక్తికి పునాది అయింది. దేశానికి విస్తారమైన వ్యవసాయ భూములు, ఖనిజ సంపదతో పాటు రెండు మహాసముద్రాలపై ఆధిపత్యాన్ని కట్టబెట్టింది. అమెరికా 1861-65 మధ్య అంతర్యుద్ధంతో అతలాకుతలమైంది. బానిసత్వమే అందుకు ప్రధాన కారణం. దక్షిణ రాష్ట్రాల వ్యవసాయం ఆఫ్రికన్ బానిసల శ్రమపై ఆధారపడగా.. ఉత్తర రాష్ట్రాలు పారిశ్రామికీకరణ వైపు వెళ్లి బానిసత్వాన్ని వ్యతిరేకించాయి. ఈ విభేదాలు దేశాన్ని రెండు శిబిరాలుగా చీల్చాయి. అబ్రహాం లింకన్ అధ్యక్షుడిగా ఎన్నికవడంతో 11 దక్షిణ రాష్ట్రాల విడిపోయి ప్రత్యేక సమాఖ్యను ఏర్పాటుచేశాయి. అంతర్యుద్ధంలో ఆరు లక్షల మందికిపైగా మరణించారు. 1863లో లింకన్ బానిసల విముక్తి ప్రకటన జారీ చేయడంతో అంతర్యుద్ధం.. స్వేచ్ఛ కోసం పోరాటంగా మారింది. ఉత్తర రాష్ట్రాల విజయంతో బానిసత్వం రద్దయింది. అయితే జాతి వివక్ష వెంటనే అంతరించిపోలేదు. సమాన హక్కుల కోసం నల్లజాతీయులు మరో శతాబ్దం పాటు పోరాడాల్సి వచ్చింది. అయినప్పటికీ అంతర్యుద్ధమే అమెరికాను శాశ్వతంగా ఏకీకృత దేశంగా నిలబెట్టిందని చెప్పొచ్చు. అందుకే చరిత్రకారులు దీనిని అమెరికా రెండో జననంగా పిలుస్తారు. ఇలా దేశం విస్తరించడానికి అప్పటి నాయకుల కృషి ఎనలేనిది. ఇప్పుడు ట్రంప్ కూడా రాజ్య విస్తరణ కాంక్షను వదులుకోవడం లేదు.

# మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు సెక్యూరిటీని వెంటనే పునరుద్ధరించాలి

**: కాశపాగ ఇమ్మయ్య డిమాండ్**

**సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్యకు వినతిపత్రం సమర్పణ**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్ జులై 3:** తెలంగాణ పోలీస్ శాఖలో అహర్నిశలు శ్రమించి, సమాజ సేవకు అంకితమైన మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి గతంలో ఉన్న భద్రతను వెంటనే పునరుద్ధరించాలని సంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్య గారిని కలిసి వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాశపాగ ఇమ్మయ్య మాట్లాడుతూ... పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు చేసిన విశేష సేవలను, ఆయనకున్న ప్రాణహానిని గమనించి అప్పటి ప్రభుత్వం ఆయనకు బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు అదనపు భద్రతను కల్పించిందని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఆయనకు ఉన్న సెక్యూరిటీని తొలగించడం అత్యంత విచారకరమన్నారు. "భవిష్యత్తులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారికి ఎలాంటి ఇబ్బందికర సంఘటనలు జరిగినా, ఆయన ప్రాణానికి ఏ చిన్న హాని తలపెట్టినా ఈ ప్రభుత్వమే సంపూర్ణ బాధ్యత వహించాల్సి ఉంటుంది." కాశపాగ ఇమ్మయ్య, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రభుత్వం ఎలాంటి రాజకీయ పక్షపాతం చూపకుండా, ఆయన ప్రాణ ముప్పును పరిగణనలోకి తీసుకుని గతంలో ఉన్న అన్ని రకాల భద్రతా వసతులను, బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని తక్షణమే పునరుద్ధరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మునిపల్లి మండల నాయకులు ఆనంద్ రావు, వట్టిపల్లి నాయకులు కేరూర్ కుమార్ తదితరులు పాల్గొని ప్రవీణ్ కుమార్ గారి భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతా సిబ్బందిని తొలగించడంపై ప్రభుత్వం పునరాలోచించాలని వారు డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల భూపోరాటంలో పాల్గొన్న సంగారెడ్డి నాయకులు



**సంగారెడ్డి ప్రతినిధి జులై 3 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ ఉద్యమకారుల భూపోరాట కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కలబ్గూర్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు. పోలీసుల కళ్లుగప్పి నిర్వహించిన ఈ భూపోరాటంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి చాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, వారి హక్కులను పరిరక్షించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమం, గౌరవ పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేణు మాధవ్, గోపాల్ రెడ్డి, చంద్రిక కరుణాకర్, కృష్ణ, నితిన్ ఆనంద్ యాదవ్, మనోజ్ రెడ్డి, నరసింహా రెడ్డి, కృష్ణ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అందోల్ నియోజకవర్గంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో అభివృద్ధి పనులువేగవంతంగా కొనసాగుతున్నాయి

**మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ సత్యనారాయణ (చిట్టిబాబు )**

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 3( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



అందోల్ మండలం సుమారు రూ.40 కోట్ల వ్యయంతో సంగుపేట చౌరస్తా నుంచి పోతిరెడ్డిపల్లి, ఎస్. ఇటిక్యాల, ముదిమాణిక్యం పరిసర గ్రామాలకు రహదారుల అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే ఈ అభివృద్ధి కార్యక్రమానికి కృషి చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాహిత కార్యక్రమాలు మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# జూలై 7న గ్రామ గామ ఎమ్మార్పీఎస్ జెండా పండుగ విజయవంతం చేయాలని....

**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి జులై 3 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



జులై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేసి , మాదిగ అమరవీరులకు నివాళులర్పించి,మాదిగ జాతి త్యాగం ను గుర్తు చేసుకొని ప్రతి ఒక్కరు స్వతంత్రంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే రోజు మన జాతి నాయకుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఊరిలో కేక్ కటింగ్ చెయాలి అని కోరడం జరిగింది సంగారెడ్డి జిల్లా ఎం ఆర్ పి ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి జంప్గి జాన్ మాదిగ

# గుర్తింపు లేకుండా నడుస్తున్న భృంగ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**యజమాన్యాలకు తొత్తుగా మారిన మండల ఎంఈఓ ను సస్పెండ్ చేయాలి పీ డీ ఎస్ యు డిమాండ్**





**జహీరాబాద్ ప్రతినిధి జులై 3( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంపి డి ఎస్ యు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎలాంటి గుర్తింపు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు ఏం పాటించకుండా విచ్చలవిడిగా ప్రచారం నిర్వహించి అడ్మిషన్లు తీసుకుంటున్న భృంగి లిఇంటర్నేషనల్ స్కూల్ . ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తమ ఇష్టానుసారంగా అడ్మిషన్లు తీసుకొని విద్యార్థుల జీవితాలను ఆగం చేయాలని చూస్తున్న, పలుమార్లు జహీరాబాద్ మండల్ ఎంఈఓ గారికి విన్నవించిన ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. అని ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా అనంతరం ఆర్డిఓ గారికి వినిత పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ జహీరాబాద్ మండలంలో విద్యను పూర్తిగా వ్యాపార మయంగా చేసిన జహీరాబాద్ మండల ఎంఈఓ మాత్రం దున్నపోతు మీద వర్షం పడ్డట్టు యజమాన్యాలకు తొత్తుగా మారిన ఎంఈఓ తక్షణమే సస్పెండ్ చేయాలని గుర్తింపు లేకుండా నడుస్తున్న స్కూల్ ల యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విద్యార్థుల భవిష్యత్తును అంతేకాకుండా విద్యార్థులకు తగిన న్యాయం చేసే విధంగా అధికారులు ఉండాలి కానీ విద్యార్థుల జీవితాలు నాశనం చేయడం సరైన తీరు కాదు అదేవిధంగా ఎంఈఓ మానయ్య తయారు కావడం దురదృష్టకరం తక్షణమే సస్పెండ్ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సంసిద్ధం అవుతామని అన్నారు ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యు డివిజన్ కార్యదర్శి ఈ గోపాల్ నాయకులు రాజ్. రాకేష్. మహమ్మద్ రఫీ .శంషాద్. భాగ్యశ్రీ .అంబికా. వైష్ణవి అక్షయ ,భవాని, సాక్షి, సంధ్య తదితరులు పాల్గొన్నారు

# మంత్రిదామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు సంగుపేట నుంచి ముది మాణిక్యం వరకు ఉన్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు

**అందోల్ ప్రతినిధి జులై 3 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



అందోల్ మండలం సంగుపేట నుంచి ముది మాణిక్యం వరకు ఉన్న బీటీ రోడ్ ముది మాణిక్యం ప్రక్కల ఉన్న పలు గ్రామాలలో ఉన్న రోడ్లను కలుపుకొనిఈరోజు 40 కోట్ల రూపాయలతో సంగుపేట చౌరస్తా నుండి పోతిరెడ్డిపల్లి నుండి ఎస్ ఇటిక్యాల్ నుండి ముదిమాణిక్యం ప్రక్కన ఉన్న పలు గ్రామాలలో ఉన్న రోడ్లకు మహర్ధష ఈరోజు పెద్దలు గౌరవ తెలంగాణ మంత్రి వర్యులు దామోదర రాజనరసింహ గారి ఆదేశాల మేరకు రోడ్ల పనులకు పూజలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య గారు ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణ రెడ్డి గారు ఆందోల్ జోగిపేట వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ చిట్టిబాబు గారు పెద్దలు గౌరవనీయులు శేరి జగన్మోహన్ రెడ్డి గారు మార్కెట్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి గారు మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభ రెడ్డి గారు సంగుపేట సర్పంచ్ రామచంద్రా రెడ్డి గారు ఆందోల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజు గారు మాజీ ఎంపీటీసీ రాజా రెడ్డి గారు మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డి అరుణ్ కుమార్ గారు మర్రి అరుణకుమారి గారు కల్పన హరికృష్ణ గౌడ్ గారు శశిరేఖ అనిల్ కుమార్ గారు మాజీ కౌన్సిలర్ పిట్ల లక్ష్మణ్ గారు నరేందర్ రెడ్డి గారు శ్రీనివాస్ రెడ్డి గారు మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి గారు కాంట్రాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారు అలాగే మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్ గారు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# యూరియా యాప్ ను తొలగించి మామూలు పద్ధతిలో యూరియాను అందించాలని రైతుల డిమాండ్

**అందోల్ జులై 3 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు పండించే పంటకు అవసరమైనటువంటి యూరియా బస్తాలకు ప్రభుత్వం యాప్ ద్వారా యూరియా బస్తాలను బుక్ చేసుకోవాలని నిర్ణయించడంతో నూటికి 70 శాతం చదివి చదవని వయసులో ఉన్న రైతులు ఎక్కువ శాతం ఉన్నారు వారి దగ్గర స్మార్ట్ ఫోన్లు ఉండవు దానితో వారు పండించే పంటకు యూరియా బస్తాలు ఎక్కడ తెచ్చుకోవాలో అయోమయ పరిస్థితిలో ఉన్నారు . అదే కాకుండా ఎన్నడూ లేని విధంగా అన్ని విధాల రైతులను ఆదుకుంటామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను యూరియా బస్తాల కోసం వ్యాప్ ను పెట్టి నిండా ముంచిందని రైతులు మండిపడుతున్నారు ఎక్కడ వెళ్లాలో ఎవరికి అడగాలో దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఉన్నారు అదే కాకుండా 20 20 డిఏపి మందు సంచుల పైన అధిక రేట్లు పెంచి రైతులు అసలు పంటలు పండించన్న వద్దనే నిర్ణయానికి వచ్చే విధంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు రైతులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి ఇప్పటికైనా




వ్యవసాయ శాఖ మంత్రి అదే విధంగా ముఖ్యమంత్రి స్పందించి ఎన్నికల్లో వచ్చిన హామీల ప్రకారం రైతులను అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి అందులో భాగంగానే వెంటనే యూరియా యాప్ ను తొలగించి పెంచినటువంటి మందు సంచుల రేట్లు తగ్గించి అన్ని విధాల రైతులను ఆదుకుంటారని రైతు నాయకులు వేడుకుంటున్నారు



రైతు పుట్టి శేఖర్



రైతు పోతిరెడ్డిపల్లి ప్రకాష్



మహిళ రైతు నాయకురాలు
యం. కవిత అల్మాయిపేట్



రైతు పాండురగం
సాయిబాన్ పేట్

# ప్రత్యామ్నాయ పంటలతోనే దిగుబడులు

**చౌడేపల్లి ప్రతినిధి జులై 03 రిపబ్లిక్ న్యూస్**



అన్నమయ్య జిల్లా బోయకొండ ఆర్ఆర్ కాలనీ నందు శుక్రవారం ఎస్టీ రైతులతో ప్రత్యేక అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి శివన్నారాయణ గారు మాట్లాడుతూ, ఈ ఏడాది 'ఎల్ నినో' ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, అలాగే వడగాలుల తీవ్రత కూడా ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. ఇటువంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమించడానికి రైతులు సాంప్రదాయ వరి సాగుకు స్వస్తి చెప్పి, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. తక్కువ కాలంలోనే చేతికి వచ్చే, అలాగే బెట్ట (కరుడు) పరిస్థితులను సమర్థవంతంగా తట్టుకునే జొన్న, సజ్జ, రాగులు వంటి చిరుధాన్యాల పంటలను సాగు చేసుకోవడం ద్వారా నష్టాల నుంచి గట్టెక్కవచ్చని ఆయన సూచించారు. రైతులు 'ప్రీ-మాన్‌సూన్ డ్రై సోయింగ్' (తొలకరి ముందే పొడి నేలలో విత్తడం) పద్ధతిని పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి కోరారు. వర్షాలు పడటానికి ఒకటి లేదా రెండు వారాల ముందే పొడి నేలలో విత్తనాలు నాటడం వల్ల, ఆ తర్వాత పడే మొదటి వర్షానికే వేర్లు భూమిలోకి బలంగా పాతుకుపోతాయని, తద్వారా పంటకు బెట్టను తట్టుకునే శక్తి లభిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ఎస్టీ రైతులకు ప్రభుత్వం తరపున 50 శాతం సబ్సిడీ (రాయితీ) కింద కంది విత్తనాలను పంపిణీ చేశారు.

అలాగే, బోర్ బావుల వసతి ఉన్న రైతులు ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకుని డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం) పరికరాలను అమర్చుకోవాలని, దీనివల్ల తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

ఈ అవగాహన సదస్సులో పుంగనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శివకుమార్, వ్యవసాయ అధికారి మోహన్ కుమార్, ఆత్మ బి.టి.ఎం అమృత్ కుమార్, ఏఈఓ శివ శంకర్, వి.ఎ.ఎ.లు శ్రీదేవి, నవీన్ పాల్గొన్నారు. వీరితో పాటు ఎస్.ఆర్.ఆర్.ఐ ఎన్జీఓ ప్రతినిధులు ఎస్. రామాచారి, పి. శ్రీనివాసులు, ఆర్. శరత్, జి. సుబ్బరాజు మరియు పెద్ద సంఖ్యలో యానాది (ఎస్టీ) రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జనసేనలో సేవలకు గుర్తింపు దిశగా అడుగు..

**నిర్మాణ సారధిగా అవకాశం కోసం నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాసు గురు బాబు దరఖాస్తు.....**

**నంద్యాల జూలై 3 (రిపబ్లిక్ న్యూస్) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మెంబర్షిప్ టు లీడర్షిప్" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు నాయకత్వ బాధ్యతలు అప్పగించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నిర్మాణ సారధుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది ఈ నేపథ్యంలో నంద్యాల నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీల నేత మారాసు గురు బాబు జనసేన పార్టీ సమాచార కమిటీ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి తన బయోడేటాను అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ నిర్వహించిన



పలు కార్యక్రమాలు,ప్రజా సమస్యలపై చేపట్టిన పోరాటాలు, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వస్తున్నారు. ముఖ్యంగా క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముందుండి పనిచేసి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. గ్రామస్థాయి నుంచి పార్టీ విస్తరణ, కార్యకర్తల సమన్వయంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నట్లు పార్టీకి మరింత సేవ చేయాలనే సంకల్పంతో నిర్మాణ సారధిగా అవకాశం కల్పించాలని కోరుతూ తన వివరాలను పరిశీలకులకు సమర్పించినట్లు తెలిపారు పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే కార్యకర్తలకు నాయకత్వ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో చేపట్టిన "మెంబర్షిప్ టులీడర్షిప్" కార్యక్రమం నంద్యాల పార్లమెంట్లో జనసేన నేతలు వీర మహిళలు కార్యకర్తల్లో విశేష ఉత్సాహాన్ని నింపుతోందని పేర్కొన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ జనసేన నేతలు ,వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు......

# ఆదివారం నంద్యాల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**అధ్యక్షులుగా సందీప్ కుమార్,కార్యదర్శి గా మేడా చంద్రశేఖర్, కోశాధికారి గా సురేష్ ప్రమాణ స్వీకారం చేస్తారు.**

**రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్ర రావు అతిథులుగా పాల్గొంటారు. - నూతన కార్యవర్గంతో డాక్టర్ రవి కృష్ణ ప్రమాణస్వీకారం చేయిస్తారు.**

**నంద్యాల జూలై 3( రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల లయన్స్ క్లబ్ 2026 -27 సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం రామకృష్ణ పీజీ కళాశాలలో నిర్వహిస్తున్నారు. అధ్యక్షులుగా ముదియనూర్ సందీప్ కుమార్,కార్యదర్శిగా మేడా చంద్రశేఖర్,కోశాధికారిగా సురేష్ లతో పాటు మిగిలిన కార్యవర్గంతో లయన్స్ జిల్లా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ ప్రమాణస్వీకారం చేయిస్తారు. రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి,శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు అతిథులుగా పాల్గొంటున్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ తో పాటు



గత సంవత్సర కాలంగా సేవలందించిన అధ్యక్ష కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకోబడిన సందీప్, మేడా చంద్రశేఖర్, సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ 1970 సంవత్సరంలో ప్రారంభించబడిందని, గత 56 సంవత్సరాలుగా నంద్యాల లయన్స్ క్లబ్ ప్రజలకు అనేక రకాల సేవా కార్యక్రమాల్ని నిరంతరంగా కొనసాగిస్తూ వస్తున్నదని అన్నారు. గత సంవత్సర కాలంగా నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా వ్యవహరించిన సోమేశుల నాగరాజు, తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ 100 సేవా కార్యక్రమాలను నిర్వహించి నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతిష్టను ఇనుమడింప చేశారని అభినందించారు.

నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపికైన సందీప్, చంద్రశేఖర్, కోశాధికారి సురేష్ మాట్లాడుతూ రానున్న సంవత్సర కాలంలో లయన్స్ క్లబ్ తరఫున సామాజిక సేవా కార్యక్రమాలు,దివ్యాంగులకు, వృద్ధులకు సహాయ కార్యక్రమాలు,పర్యావరణ,విద్య ,సాంస్కృతిక ,క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

# అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలి

**"వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా మహానందిలో ప్రత్యేక గ్రీవెన్స్ వేదిక**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**ప్రత్యేక పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం**

**ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**







**నంద్యాల బ్యూరో, జులై 3 (రిపబ్లిక్ న్యూస్)** అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలంలోని కమ్మ సత్రం నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి లతో కలిసి "వన్ మంత్ ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలతో పాటు, ప్రతి నెల ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసి అక్కడ వరుసగా నాలుగు వారాల పాటు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

జిల్లాలో ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున అధికారులు ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. తీసుకుంటున్న చర్యలను నేరుగా ప్రజలకు తెలియజేయాలని స్పష్టం చేశారు. అర్జీలు సమర్పించిన వారికి తప్పకుండా రసీదులు ఇవ్వాలన్నారు. ఇళ్లు, స్థలాలు, పెన్షన్లు, రెవెన్యూ అంశాలు, భూమి వివాదాలు సహా ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ఈ వేదిక ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై అధిక ప్రాధాన్యతనిస్తోందని ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, అవసరమైన చోట వ్యక్తిగతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కార పురోగతిపై నిరంతర సమీక్ష ఉంటుందన్నారు.శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో జిల్లా కేంద్రానికే పరిమితమైన గ్రీవెన్స్ వ్యవస్థను ఇప్పుడు నియోజకవర్గ స్థాయికి విస్తరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం కలిగిందన్నారు. నెలలో వచ్చే నాలుగు వారాల్లో ఒక్కో మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా తమ సమస్యలను అధికారులకు వివరించి, ఈ ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ప్రత్యేక పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులు**

1)మహానంది మండలం, బొల్లవరం గ్రామానికి చెందిన ఉమ్మడి వెంకటస్వామి బొమ్మవరం గ్రామ పొలిమేరలోని సర్వే నెంబర్ 44 లో 1.5 సెంట్ల భూమిలో టీజీపీ కాలువ పోయిందని అధికారులు చెప్పడం జరిగింది కానీ ఈ భూమిలో పిజిపి కాలువ పోలేదు సర్వే చేసి నా భూమి నాకు ఉండేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 2) మహానంది మండలం, మహానంది గ్రామానికి చెందిన జి వెంకటరమణ మేము ముగ్గురం కుటుంబ సభ్యులము మా అమ్మ చనిపోయింది. మా నాన్న మమ్మల్ని వదిలేసి వెళ్లిపోయాడు మాకు ఎవరూ దిక్కులేరు. ఉండటానికి ఇల్లు కూడా లేదు దయచేసి మాకు ఇల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు

3) మహానంది మండలం, యు.బొల్లవరం గ్రామానికి చెందిన కే.మోహన్ సర్వే నంబర్ 232లో 95 సెంట్ల భూమి నా పేరు మీద ఉంది. ఈ భూమి రీ -సర్వే చేసిన తర్వాత 29 సెంట్లు ఇతరుల పేరు మీద ఎక్కించడం జరిగింది. రెవెన్యూ అధికారులు ఈ సమస్యను గుర్తించి నా భూమి నాకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.

ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఆర్డీవో విశ్వనాధ్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సీఏ ఫౌండేషన్ అర్హత సాధించిన న్యూక్లియస్ విద్యార్థులు




**నంద్యాల జులై 3 (రిపబ్లిక్ న్యూస్) :** శుక్రవారం ప్రకటించిన సీఏ ఫౌండేషన్ ఫలితాలలో పట్టణం లోని న్యూక్లియస్ కళాశాలలో చదువుతున్న సాదియా సుల్తానా 220 మార్కులతో మరియు జొన్నలగడ్డ తులసి 200 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ సిఏ ఫౌండేషన్ నంద్యాలలో చదివి ఉత్తీర్ణత సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు. క్రమశిక్షణగా ప్రిపేర్ కావడం మాక్ టెస్టులు నిరంతరం రాయడం మా విజయానికి తోడ్పడిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ దూరప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా న్యూక్లియస్ కళాశాలలో సీఏ సంబంధిత విద్యను అందిస్తున్నామని తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# డిజిటలైజేషన్‌లో జాప్యం తగదు

**: ఈఆర్వో చల్లా ఓబులేసు**

**ఎస్ఐఆర్ ప్రక్రియలో రోజువారీ లక్ష్యాలను పెంచుకోవాలి**

**జూలై 14లోపు ఎన్యూమరేషన్, డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 3)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా స్వీకరించిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని వెంటనే డిజిటలైజేషన్ చేయాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు బీఎల్‌వోలను ఆదేశించారు.

ఆయన 17వ పోలింగ్ కేంద్రం పరిధిలోని అశోక్‌నగర్ కే.సీ. కెనాల్ బండ్ ప్రాంతంలో ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం బీఎల్‌వోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి రోజువారీ లక్ష్యాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ గడువు సమీపిస్తున్నందున ఎలాంటి జాప్యానికి తావులేకుండా ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. స్వీకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను పెండింగ్‌లో ఉంచకుండా, వీలైనంత వరకు ఓటరు వద్దే డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా పంపిణీ చేయాల్సిన ఎన్యూమరేషన్ ఫారాలు ఉంటే, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బీఎల్‌ఏల సహకారంతో సంబంధిత ఓటర్లను గుర్తించి వెంటనే పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి బీఎల్‌వో రోజువారీ లక్ష్యాలను పెంచుకుని, జూలై 14 గడువులోపు ఎన్యూమరేషన్‌తో పాటు డిజిటలైజేషన్ ప్రక్రియను కూడా పూర్తిచేసి ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అత్యల్ప శాతంలో ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ ఉన్న బీఎల్‌వోలపై సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు, అదనపు ఏఈఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



**బండి ఆత్మకూరు, జులై 03, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలం ఈర్నపాడు, పార్నపల్లి, బండి ఆత్మకూరు గ్రామాలలోని ఎరువుల దుకాణాలలో వ్యవసాయ శాఖ స్క్వాడ్ టీం విస్తృత తనిఖీలు నిర్వహించింది. శుక్రవారం తంగడంచ ఫారం ఏడిఏ అరుణలత, ఏఓ అశోక్ కుమార్ రెడ్డిలు స్థానిక ఏఓ పవన్ కుమార్ తో కలిసి ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. మండలంలోని అనుపమ ఎంటర్ప్రైజెస్, ప్రశాంతి ఫర్టిలైజర్స్, ఓంకారేశ్వర బండి ఆత్మకూరులో ఉన్న ఓంకారేశ్వర, సంత జుటూరులోని దుర్గ భవాని ఫర్టిలైజర్స్ లలో తనిఖీ చేశారు. దుకాణాలలోని యూరియా, డీఏపి నిల్వలను పరిశీలించి వాటిని ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు పంపిణీ చేస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. డీలర్ల వద్ద ఉన్న స్టాక్ రిజిస్టర్లు, ఫిజికల్ బ్యాలెన్స్ (అసలు నిల్వల ) డిబిటి రికార్డులను తనిఖీ చేశారు. అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డీలర్లకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు సేవలు అందించాలని డీలర్లకు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయిస్తే రైతులు రాతపూర్వక ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ తనిఖీల్లో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రభుత్వ పాఠశాలల్లో ఇబ్బందుల్లేకుండా ప్రవేశాలు కల్పించాలి

**అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలి**

**తల్లిదండ్రుల్లో సానుకూల అభిప్రాయం పెంచేలా అధికారులు పనిచేయాలి : కలెక్టర్ డా. ఏ. సిరి**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 3)** జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ, గురుకుల, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అర్హులైన ప్రతి విద్యార్థికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రవేశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గిరిజన, బీసీ, సాంఘిక, మైనారిటీ సంక్షేమ శాఖల పాఠశాలలు, హాస్టళ్లలో ప్రవేశాలు, సీట్ల భర్తీ, ఖాళీలు, అదనపు ప్రవేశాలపై ఆమె సమీక్షించారు.

పాఠశాలల మంజూరైన సామర్థ్యం, ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య, ఖాళీ సీట్లు, అదనపు ప్రవేశాల వివరాలను పరిశీలించిన కలెక్టర్, అవసరమైన చోట సీట్ల సర్దుబాటు చేసి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే వారం నాటికి ఖాళీల భర్తీలో గణనీయమైన పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. అదనపు మరుగుదొడ్లు, పారిశుద్ధ్య పనులు సహా అన్ని మౌలిక సదుపాయాలను నిర్ణీత గడువులో పూర్తి చేసి విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యాసంస్థల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించి, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంచేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సర్వ శిక్ష అభియాన్ పీఓ లోకరాజ్, బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, గిరిజన సంక్షేమ అధికారి సురేష్, మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com